వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 14, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు


## కాంగ్రెస్‌వి మాటలే.. చేతల్లేవ్

2లో...


- మేడిగడ్డ... ఓ పొలిటికల్ డ్రామా
- రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు?
- సీబీఐ విచారణకు బీజేపీ రెడీ
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి జిల్లాలో సుడిగాలి పర్యటన



*వరంగల్, ప్రభాతవార్త :*

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరంపై సీబీఐ దర్యాప్తు ఎందుకు కోరడం

# అవినీతి జరిగింది...... శిక్ష తప్పదు



- మేడిగడ్డ ఆగం అయ్యింది,
- అన్నారం, సుందిళ్ల సున్న అయ్యాయి
- కాళేశ్వరం కేసీఆర్ జేబు సంస్థగా మారింది
- కూలింది కాళేశ్వరం ప్రాజెక్ట్ కాదు. తెలంగాణ ప్రజల నమ్మకం

- కుంగింది మేడిగడ్డ ఫిల్లర్లు కాదు.. నాలుగు కోట్ల ప్రజల ఆశలు
- కేసీఆర్ కాళేశ్వరంకు కాదు, కాశీకు పోయి భిక్షమెత్తుకోవాలి
- కేసీఆర్‌కు కాలు విరిగితే నల్లగొండ సభకు ఎలా పోయిండు...
- కాళేశ్వరం దోపిడిని కప్పి పుచ్చుకోడానికే నల్లగొండ సభ
- నల్లగొండ సభలో సత్యహరిశ్చంద్రుని లాగా మాట్లాడిన కేసీఆర్
- కాళేశ్వరం అవినీతిలో కేసీఆర్‌కు వాటా అందుకే నోరుమెదపడం లేదు
- కృష్ణానది జలాలలో ఏనుగు పోయింది తోక మిగిలింది
- రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

లక్షల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు పెట్టి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్ట్‌లను చేపడితే సంవత్సరాలు కూడా గడవకముందే కుంగిపోయాయని, బిఆర్ఎస్ నేతలకు కాళేశ్వరం పాపం తగిలిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు మంత్రులు ధనసరి సీతక్క, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర రావు, పొన్నం ప్రభాకర్, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని అంబట్‌పల్లి వద్ద గల బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన మేడిగడ్డ బ్యారేజ్ కుంగిన విధానాన్ని పరిశీలించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనను పోలీసు నిర్బంధంతో ఆపిన రాహూల్ గాంధీతో కలిసి అప్పుడు సందర్శించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం వారి లోపాలను బయట పడకుండా పోలీసు వారితో రాకపోకలను నిలిపి వేశారన్నారు. డ్యాం సేఫ్టి అధికారుల సూచనలతో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విజిలెన్స్ ఎంక్వైరీ జరిగిందన్నారు. కాగ్, విజిలెన్స్ నివేదిక ద్వారా లక్ష కోట్ల కుంభకోణం జరిగినట్లు గుర్తించినట్లు సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర బడ్జెట్ సమా వేశాలలో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై చర్చ పెడుదామని

వివరాలు 2 లో..

## ఉలిక్కిపడ్డ..... గూడూరు

- మంత్రాల నెపంతో కుటుంబంపై దాడి
- పట్టపగలే నడిరోడ్డుపై దారుణ హత్య
- అనుమానమే పెనుభూతంగా మారింది
- ఓ యువకుడి కిరాతకం





వివరాలు 3 లో..

*గూడూరు, ప్రభాతవార్త*

పట్టపగలే గూడూరు ఉలిక్కిపడింది. నడి రోడ్డుపై విచక్షణా రహితంగా జరిపిన దాడి ఇద్దరి ప్రాణాలను బలికొంది. అనుమానమే పెను భూతమై శివాలెత్తిన ఓ యువకుడు మానవత్వం మరిచి తమ పక్కింటి వారిపైనే ఇనుపరాడ్‌తో కొట్టి దారుణంగా చంపాడు. మంత్రాల నెపంతో యేళ్ల తరబడిగా రెండు కుటుంబాల మధ్య కొనసాగుతున్న గొడవలు తీవ్రస్థాయికి చేరి రాక్షసత్వం జడలు విప్పింది. ఎలాగైనా తన పంతం నెగ్గించుకోవాలన్న ఆవేశంతో రోడ్డుపై వెళుతున్న వారిని అడ్డగించి దాడికి దిగాడు. ఈ హఠాత్ పరిణామంతో ఎదురించలేని పరిస్థితిలో తల్లీ కొడుకులు హతం కాగా తండ్రి గాయపడ్డాడు. వివరాలిలా...

## పనుల జాప్యంపై ఇంక... ఉపేక్షించేది లేదు



వివరాలు 2 లో..

- నిర్లక్ష్యం చేస్తే ఏమవుతుందో ముందే చెప్తాం
- పోలీసుల సేవలు అభినందనీయం
- మీ శక్తి సామర్థ్యాలను మరోసారి ఆలస్యమైన పనులపై చూడండి
- లోటు పాట్లు ఏమున్నా 21లోగా సరిచేయండి
- లక్నవరం లీకేజీ నీటిని అరికట్టాలని మంత్రి ఆదేశం
- రాష్ట్ర శిశు సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

*మేడారం, ప్రభాతవార్త :*

భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించుట కోసం పనులు ఆలస్యం చేస్తే ఉపేక్షించేది లేదని మంత్రి సీతక్క హెచ్చరించారు. మంగళవారం జాతర పనులపై అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధ్యక్షతన హరిత హోటల్ నందు అత్యవసర సమావేశం నిర్వహించారు. అన్ని శాఖల అధికారులను శాఖల వారీగా వివరాలు తెలపాలని కోరారు. పారిశుద్ధ్యం, త్రాగునీరు, జంపన్నవాగులో స్నానాలకు నీటి కొరత కల్పించే పనులు ట్రాన్స్

16లో..



16 పేజీలో

## ఉద్యోగ నియామక పత్రాలను అందుకోనున్న జిల్లా అభ్యర్థులు

-జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:*

సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నేడు(బుధవారం) పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను అందచేయనున్న

# అవినీతి జరిగింది శిక్ష తప్పదు

### మొదటి పేజీ తరువాయి :

అనుకున్నట్లు తెలిపారు. కానీ ప్రజల ముందు అవినీతి పరునిగా తెలుస్తదని కృష్ణ జలాలపై నల్లగొండలో కేసిఆరన సభ పెట్టినట్లు తెలిపారు. నల్లగొండ సభలో మాజీ సిఎం కేసిఆర్ సత్య హరిశ్చంద్రునిలా మాట్లాడారని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సావునోట్ల తలపెట్టానని లక్ష ఒక్కసారి లబద్ధం చెప్పారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్ట్‌లతపై తీసుకువచ్చిన విధానాలు తప్పి కొట్టాలంటే వారు రాలేదన్నారు. కాళేశ్వరంపై అనుమానాలను నివృత్తి చేయడానికి బిఆర్ఎస్ నేతలను మేడిగడ్డకు రమ్మని ఆహ్వానించినట్లు తెలిపారు. ప్రజల సమస్యలను ప్రజాకోర్టులో చర్చించుకుందాం అంటే కాలు విరిగిందనీ రాలేదని, కాలు విరిగితే నల్లగొండ సభకు ఎలా వెళ్లారని సిఎం



రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కాళేశ్వరంలో జరిగిన దోపిడిని కప్పి పుచ్చుకోవడానికే నేడు నల్లగొండ సభ పెట్టారని విమర్శించారు. తప్పులకు పాల్పడే వారికి ఎలాంటి తప్పులు కనబడవని అన్నారు. మేడిగడ్డ ఆగం అయ్యిందని, అన్నారం, సుందిళ్ల సున్నా అయిపోయాయని అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో తీర్మాణం చేస్తే హరీష్ రావు ఎలా మద్దతు ఇచ్చారని అన్నారు. తీర్మాణంలో లోపాలు ఉంటే మరి వారేందుకు రాలేదని ప్రశ్నించారు. ప్రజలకు మేలు జరిగే విధానాలకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు. ఉద్యకారునివని, 10సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన కేసిఆర్ ఎందుకు శాసనసభకు రావడం లేదన్నారు. కాళేశ్వరంలో జరిగిన అవినీతిలో కేసిఆర్‌కు వాట లేకపోతే ఎందుకు ఇంతవరకు కాళేశ్వరం ప్రాజెక్టుపై నోరు మెదపడం లేదన్నారు. కాళేశ్వరం సమస్యను తప్పుదోవ పట్టించడానికే నల్లగొండలో సభ ఏర్పాటు చేసుకున్నారని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతిపక్ష నాయకుని హోదాలో కేసిఆర్ ఒక్కరోజు అసెంబ్లీలో మాట్లాడుతా లేరని అన్నారు. కేసిఆర్ అబద్దాలను నమ్మడానికి తెలంగాణ ప్రజలు ఇగ సిద్ధంగా లేరని అన్నారు. కాళేశ్వరం ప్రాజెకటలో జరిగిన నిజాలను కళ్లకి కట్టినట్లు చూపించడానికి



ఈకార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు సిఎం తెలిపారు. ఇంతటి కుంభకోణాన్ని మీడియా ప్రతినిధులు ప్రజలకు చూపించాలన్నారు. కేసిఆర్ ప్పిటికైన అసెంబ్లీకి వచ్చి వారి సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. కృష్ణానది జలాలలో ఏనుగు పోయిందని తోక మాత్రమే మిగిలిందని విమర్శించారు. అన్ని పొరపాట్లకు కేసిఆర్ కారణమని, నీళ్ల నింపలేదు కాబట్టి మేడిగడ్డ బ్యారేజ్ ఇలా ఉందని, నీళ్ల నింపితే ఎప్పుడూ కుప్పకూలి పోతుందో తెలియదన్నారు. కేసిఆర్ చేసిన తప్పిదాలను తెలంగాణ ప్రజలు గుర్తిస్తున్నారని అన్నారు. కేసిఆర్ రేపు అసెంబ్లీకి రావాలని, కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై, కృష్ణానది జలాలపై సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. ఎంతోమంది గొప్ప వ్యక్తులు, నిరుద్యోగులు చనిపోయినా కానీ కేసిఆర్ ఎన్నడూ బయటకు రాలేదని, అవతారం మార్చి ఆడుకుంటున్నారని అన్నారు. సమావేశంలో వారితో పాటు రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, ధనసరి సీతక్క, పొన్నం ప్రభాకర్‌లతో పాటు ఎమ్మెల్యేలు, అధికార యంత్రాంగం, జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, ఆయా శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతి నిధులు, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌వి మాటలే..చేతల్లేవ్

### మొదటి పేజీ తరువాయి :

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరంపై సీబీఐ దర్యాప్తు ఎందుకు కోరడం లేదో సీఎం రెవంత్‌రెడ్డి చెప్పాలని కేంద్ర మంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి సవాల్ విసిరారు. మంగళవారం ఆయన వరంగల్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలే తప్ప.. చేతల్వేవని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వస్తే మేడిగడ్డపై దర్యాప్తు చేయడానికి సీబీఐ సిద్ధంగా ఉందని తెలిపారు. మేడిగడ్డ



డ్యామేజీ వ్యవహారాన్ని పొలిటికల్ మైలేజ్ కోసం కాంగ్రెస్ వాడుకుంటున్నదని ఆరోపించారు. అసెంబ్లీ బంద్ పెట్టి మేడిగడ్డకు ఎందుకు వెళ్తున్నారో ప్రజలే గమనిస్తున్నారని తెలిపారు. ప్రజా సమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీకి వెళ్లని కేసీఆర్ ఈరోజు నల్లగొండ బహిరంగ సభకు వెళ్తున్నారని విమర్శించారు. కేంద్రంపై నిందలు వేస్తూ.. ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టేందుకు కేసీఆర్ ఈ సభ పెట్టారని ఆరోపించారు.

**మూసిలో వేసినట్లే...**

కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినా..బీఆర్ఎస్ పార్టీకి ఓటు చేసినా ..ఆ ఓటు మూసీ నదిలో వేసినట్లేనని కిషన్‌రెడ్డి అన్నారు. ఒకరు కృష్ణా జలాలపై, మరొకరు కాళేశ్వరంపై రచ్చ చేస్తూ ఎంపీ ఎన్నికల్లో లబ్ధిపొందాలని



డ్రామాలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఎన్ని డ్రామాలు వేసినా దేశానికి ప్రధానిగా మోదీనే ఉండాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. తెలంగాణలో బీజేపీ డబుల్ డిజిట్ ఎంపీలను సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దేశంలో బలమైన నాయకత్వం ఒక్క బీజేపీకే ఉందన్నారు.

**వేయిస్తాంబాల ఆలయంలో పూజలు**

వేయిస్తాంబాల గుడి మండపం పనులు పూర్తి కావొచ్చాయని మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. వేయిస్తాంబాల ఆలయానికి వెళ్లిన ఆయన ముందుగా స్వామి వారికి పూజలు చేశారు. అనంతరం గుడి మండపం పనులకు పరిశీలించారు. గుడి మండపం పనులు పూర్తికావచ్చాయని తెలిపారు. త్వరలో పూజ కార్యక్రమాలు నిర్వహించి మండపాన్ని భక్తులకు అంకితం ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ బీజేపీ అధ్యక్షులు గంటా రవికుమార్, రావు పద్మ, నాయకులు డాక్టర్ కాళీప్రసాద్, ఎర్రబెల్లి ప్రదీప్‌రావు. శ్రీధర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పనుల జాప్యంపై
# ఇంకా ఉపేక్షించేది లేదు

### మొదటి పేజీ తరువాయి :



అధికారులు, ఎండోమెంట్, పోలీసు శాఖ, రోడ్డు నిర్మాణం పనులపై అడిగి తెలుసుకున్నారు. భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలలో ఆలస్యం చేస్తే బాగుండదని అన్నారు. జంపన్నవాగులో నల్లాల ఏర్పాటు పనులు బాగున్నాయన్నారు. మరుగుదొడ్ల పనులు ఆలస్యంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం చేస్తే ఏం అవుతుందో ముందే చెప్పామని అన్నారు. జాగ్రత్త చేసినట్లు అయితే మీకే మంచిదని అన్నారు. ఇప్పటి వరకు సమీక్షలు నిర్వహించాం, ఇక నుండి సమీక్షలు ఉండవు, హెచ్చరికలే ఉంటాయి.. ఫలితం అనుభవిస్తారని తెలిపారు. మీ శక్తి సామర్థ్యాలను మరోసారి చూపించి ఆలస్యం అయిన పనులపై శ్రద్ద పెట్టాలని సూచించారు.



**-పోలీసుల సేవలు అభినందనీయం**

జాతరలో పోలీసులు అందించిన సేవలు ఎంతో అభినందనీయమని రెండు నెలలుగా చేస్తున్నారని మంత్రి సీతక్క అన్నారు. మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా సేవలను అందిస్తున్నారు. జాతరకు ముందుగానే మేడారంపై అప్రమత్తం అయ్యారు. పటిష్టమైన చర్యలను చేపట్టారు. కమాండ్ కంట్రోల్ రూం నుండి పరిసరాలను నిఘా నేత్రం పెంచి ముందస్తుగా హెచ్చరికలు చేసి అన్ని పటిష్టం చేయడం బాగుందని అన్నారు. జిల్లా ఎస్పీ తమదైన శైలిలో ములుగు, ఏటూరునాగారం ఉన్నతాధికారులతో కలిసి మండల స్థాయి అధికారులు, సిబ్బంది, హోంగార్డులు, స్పెషల్ పార్టీ పోలీసులకు అవగాహన కల్పించడం విశేషంగా ఉందన్నారు. జాతర ముగిసే వరకు సేవలను విస్తృతం చేయాలని అన్నారు.

**-లోటుపాట్లు ఏమున్నా 21లోగా సరిచేయండి**

9 శాఖల అధికారులు భక్తుల కోసం జాతర పరిసరాలలో చేపట్టిన పనుల్లో ఏమైనా లోటుపాట్లు ఉన్నట్లయితే ఈ నెల 21లోగా పనులను సరిచేయాలన్నారు. లేకపోతే ఫలితాన్ని అనుభవిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అంబరేష్, ములుగు డీఎస్పీ రవీందర్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీజ, ఏటూరునాగారం ఏఎస్పీ సంకీర్త్, డీపీవో వెంకయ్య, ఈవో రాజేందర్, పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి డా.యం.శరత్‌కుమార్, పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, తహసిల్దార్ తోట రవీందర్, పస్ర సీఐ శంకర్, తొమ్మిది మండలాల ఎస్సైలు, సీఐలు, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ, రోడ్ల నిర్వహణ శాఖ, సాగునీటి శాఖ, రెవెన్యూ శాఖ, ఆర్డై అనిల్‌కుమార్, రెవెన్యూ ప్రత్యేకాధికారి గొప్ప సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ జయంతి ఉత్సవాల్లో
# పాల్గొన్న కొమ్మూరి

*జనగామ టౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :*

జనగామ పట్టణంలోని స్థానిక వీవర్స్‌కాలనీలో శ్రీభక్త మార్కండేశ్వర స్వామి ద్వితీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలకు మంగళవారం డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన ప్రత్యక పూజలు నిర్వహించి అందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్, వంగాల మల్లారెడ్డి, మేడ శ్రీనివాస్, సిద్దిరాములు, శ్రీరాం శ్రీనివాస్, యుగంధర్, సంపత్, వెంకటేశ్, చిన్న, కిరణ్, కిషోర్, శ్రీనివాస్, రాజు, సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఉలిక్కిపడ్డ గూడూరు

## మంత్రాల నెపంతో కుటుంబంపై దాడి
## పట్టపగలే నడిరోడ్డుపై దారుణ హత్య
## అనుమానమే పెనుభూతంగా మారింది
## ఓ యువకుడి కిరాతకం

**మొదటి పేజీ తరువాయి :**

*గూడూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

పట్టపగలే గూడూరు ఉలిక్కిపడింది. నడి రోడ్డుపై విచక్షణా రహితంగా జరిపిన దాడి ఇద్దరి ప్రాణాలను బలికొంది. అనుమానమే పెను భూతమై శివాలెత్తిన ఓ యువకుడు మానవత్వం మరిచి తమ పక్కింటి వారిపైనే ఇనుపరాడ్‌తో కొట్టి దారుణంగా చంపాడు. మంత్రాల నెపంతో



యేళ్ల తరబడిగా రెండు కుటుంబాల మధ్య కొనసాగుతున్న గొడవలు తీవ్రస్థాయికి చేరి రాక్షసత్వం జడలు విప్పింది. ఎలాగైనా తన పంతం నెగ్గించుకోవాలన్న ఆవేశంతో రోడ్డుపై వెళుతున్న వారిని అడ్డగించి దాడికి దిగాడు. ఈ హఠాత్‌పరిణామంతో ఎదురించలేని పరిస్థితిలో తల్లీకొడుకులు హతం కాగా తండ్రి గాయపడ్డాడు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని బొల్లెపెల్లి గ్రామానికి చెందిన తల్లీ కొడుకులు ఆలకుంట సమ్మక్క(60), ఆలకుంట సమ్మయ్య (40)లపై అదే గ్రామానికి చెందిన వారి పక్కింటి వాసి శివరాత్రి కుమారస్వామి ఇనుపరాడ్‌తో కొట్టి దారుణంగా హతమార్చాడు. ఈ దాడిలో సమ్మక్క భర్త కొమురయ్య కాలు విరిగింది. ఈ సంఘటన గూడూరు మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో మంగళవారం పట్టపగలే నడిరోడ్డుపై జరిగింది. అక్కడున్న వారు ఈ షాక్ నుండి తేరుకునే లోగానే ఇద్దరు మృతి చెందగా వెంటనే కుమారస్వామిని బంధించి పోలీసులకు అప్పగించారు. గ్రామస్తులు తెలిపిన ప్రకారం ఆలకుంట సమ్మక్క, శివరాత్రి కుమారస్వామి కుటుంబాలు పక్కపక్కనే నివాసముంటాయి. గత ఏడు సంవత్సరాలుగా ఈ రెండు కుటుంబాల మధ్య మంత్రాల గొడవలు కొనసాగుతున్నాయి. సమ్మక్క కుటుంబం చేతబడి చేయడం వల్లనే తన భార్య ఆరోగ్యం సరిగా ఉండడం లేదని కుమారస్వామి ఆరోపిస్తూ పలు మార్లు వీరితో గొడవకు దిగిన నేపథ్యంలో పెద్ద మనుషుల పంచాయితీలు కూడా పెట్టించి ఇరు కుటుంబాల వారిని మందలించినట్లు చెపుతున్నారు. దీంతో ఆటో నడుపుకుంటు కుటుంబాన్ని పోషించుకుంటున్న కుమారస్వామి గూడూరుకు మకాం మార్చి ఇక్కడే ఉంటున్నాడు. సమ్మక్క కొడుకు సమ్మయ్య కూడా ఉపాధి కొరకు వరంగల్‌లోతనభార్యాపిల్లలతోఉంటున్నాడు. కాగా సమ్మయ్య కూతురు వివాహం నిశ్చయమైన క్రమంలో ఇటీవల సమ్మయ్య బొల్లెపెల్లిలో తన తల్లి వద్దకు వచ్చి ఉంటున్నాడు. తర్వాత మంత్రాల వ్యవహారం మళ్లీ తెరపైకి రావడంతో ఇరు కుటుంబాల మధ్య గొడవలు మొదలయ్యాయి. దీనిపై సమ్మక్క కుటుంబ సభ్యులు వారం రోజుల క్రితం గూడూరు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. దీనికి స్పందించిన పోలీసులు ఈనెల 9న బొల్లెపెల్లి గ్రామంలో పోలీసు కళాజాత నిర్వహించి మూఢనమ్మకాలు, మంత్రతంత్రాలు నమ్మవద్దని ప్రజలను చైతన్య పరిచే ప్రయత్నం చేసారు. రెండు రోజుల క్రితం సమ్మయ్య కూతూరు నిశ్చితార్థ వేడుక నిర్వహించిన అనంతరం సమ్మక్క కుటుంబం మళ్లీ మంగళవారం గూడూరు పోలీసులను కలిసేందుకు వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న కుమారస్వామి పథకం ప్రకారం వారిని బస్టాండ్ సెంటర్‌లోని ఓ వాటర్‌ప్లాంట్ సమీపంలో అడ్డగించిన క్రమంలో వారి మధ్య మళ్లీ గొడవ తలెత్తినట్లు తెలిసింది. దీంతో కుమారస్వామి తన వెంట తెచ్చుకున్న ఇనుపరాడ్‌తో వారిపై దాడికి పాల్పడ్డాడు. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన తల్లికొడుకులు సమ్మక్క, సమ్మయ్యలు అక్కడికక్కడే మృతి చెందారు. సమ్మక్క భర్త కూడా గాయపడగా అతనిని ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న సిఐ ఫణిధర్, ఎస్ఐ రాణాప్రతాప్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించారు. ఈ సమయంలో మృతుల బంధువులు మృతదేహాలను తరలించడాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయగా వారిని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం. కాగా మానుకోట డిఎస్పీ సత్యనారాయణ కూడా పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి సంఘటనపై విచారణ జరిపినట్లు తెలిసింది.







# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

**నూనె వెంకటేశ్వర్లు**

*చింతపల్లి,13ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు అన్నారు.చింతపల్లి మండల కేంద్రంలో సమ్మె పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించి మాట్లాడుతూ అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి,నాలుగు లేబర్‌కోడ్‌లను తీసుకువచ్చిందని, కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి చెప్పి కార్మికుల హక్కులను కాలరాస్తుందని,వెల్ఫేర్ బోర్డును,12 గంటల పని విధానాన్ని అమల్లోకి తెస్తుందని,నరశమ దోపిడికి గురి చేస్తుందని ఆవేధన చెందారు.కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని ,నిర్ణయించేందుకు అంగీకరించకుండా బిజెపి ప్రభుత్వం నిరాకరిస్తుందని ఆరోపించారు.గ్రామ పంచాయతీ కార్మికులకు 5 నెలలనుండి వేతనాలు లేక దుర్భర జీవితాన్ని సాగిస్తున్నారని, మద్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ,మెస్ చార్జీలు పెంచాలని, గ్రామీణ ఉపాధి



పనికి 200ల రోజులు పని దినాలు పెంచి రోజుకు 600ల రూపాయలు ఇవ్వాలని.పిఎఫ్,ఈఎస్ఐ చట్టాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల కార్యదర్శి మల్లోజు శేఖర్ చారి,ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు,కార్యదర్శి వట్టికోటి శ్రీకాంత్, దేవరకొండ డివిజన్ కార్యదర్శి షేక్ షంశోద్దీన్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు వింజమూరి నరసింహ, సంబారి శంకర్,కార్మికులు వెంకటమ్మ,సైదమ్మ,కౌసల్య, మణెమ్మ,సాలేహ, జుబేదా,గౌసియా బేగం, షాహనాజ్,తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ బహిరంగా సభకు తరలి వెళ్లిన కార్యకర్తలు

*పెన్‌పహాడ్,13ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

నల్లగొండ జిల్లాలో మంగళవారం నిర్వహించిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ బహిరంగ సభకు మండలం నుండి టిఆర్ఎస్ కార్యకర్తలు , నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామానికి కార్యకర్తల తరలింపు వాహనాలను ఏర్పాటు చేశారు.తరలి వెళ్లినవారిలో నాయకులు ఊరుకొండ రాధాకృష్ణ,గూడపూరి రవి, రంగినేని రాజేష్, షేక్ రెహమాన్,తదితరులు ఉన్నారు.



## నేరాలు-దారుణాలు

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*ఖానాపురం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని బుదరావుపేట గ్రామంలో సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఇదే గ్రామానికి చెందిన షేక్ సయ్యద్(45) బ్యాండు మేళం కార్యక్రమానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో గూడూరు నుండి నర్సంపేట వైపుకు వెళుతున్న టాటా ఏసీ వాహనం వేగంగా ఢీకొట్టిందని తెలిపారు. వెంటనే కుటుంబ సభ్యులతో కలిసి నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరళించగా మృతిచెందినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు షేక్ యాకుబ్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మాధవ్ తెలిపారు.

# పరీక్షలకు ఆత్మస్థైర్యంతో హాజరుకావాలి

**సురేష్‌కుమార్**



*రామన్నపేట, ఫిబ్రవరి13 ప్రభాతవార్త*

విద్యార్థులు పరీక్షలకు ఆత్మస్థైర్యంతో హాజరుకావాలని తెలంగాణ మోడల్‌స్కూల్ (గుండాల) ప్రిన్స్‌పాల్ డాక్టర్,,సురేష్‌కుమార్ సూచించారు. రాబోవు మార్చి-2024 మాసంలో జరుగబోయే పదవతరగతి పరీక్షల్లో హాజరయ్యే విద్యార్థులకు మంగళవారం ప్రేరణ తరగతులు నిర్వహించారు. జిల్లా విద్యాశాఖాదికారి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని శ్రీ హిందూ డిగ్రీ కళాశాలలో ఉదయం తరగతులు చేపట్టగా, మద్యాహ్నం వెల్లంకిలోని జిల్లా పరిషత్తు పాఠశాలలో పరీక్షల సన్నద్ధత-ప్రేరణ అనే అంశంపై మోటివేషనల తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్‌కుమార్ మాట్లాడారు. విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలన్నారు. అలాగే శ్రీ హిందూ కళాశాలలో 98మంది విద్యార్థులు పాల్గొనగా, వెల్లంకిలో 64మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రదానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, పి.రాజశేఖర్, ఎం.ఎన్.వో జ్యోతి, ఉపాధ్యాయులు సీ.ఆర్.పి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# తాటి చెట్టు ఎక్కి వస్తున్న వ్యక్తి పై కత్తితో దాడి

*ఆత్మకూర్,13ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

పాత కక్షలను దృష్టిలో పెట్టుకుని తాటి చెట్టు ఎక్కి వస్తున్న వ్యక్తి పై కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన మండల పరిధిలోని తుమ్మల పెన్‌పహాడ్ గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తాటి చెట్టు ఎక్కి వస్తున్న కాట్ల సందీప్(25)ను అదే గ్రామానికి చెందిన ఎరగాని లింగయ్య కల్లు గీసే కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు.ఈ దాడిలో సందీప్ తల మెడ,వీపుపై గాయాలు కాగా,స్థానికులు వెంటనే సందీప్‌ను చికిత్స నిమిత్తం సూర్యాపేట జనరల్ ఆసుపత్రికి తరలింగా, పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌కు తరలించారు.సందీప్ ,లింగయ్యల మద్య గత కొంత కాలంగా కుటుంబ వివాదాలు ఉన్యాని, పలుమార్లు పెద్దల సమక్షంలో పంచాయతీలు కూడా చేసుకున్నట్లు తెలిపారు. సందీప్ సోదరుడు కాట్ల లింగయ్య ఫిర్యాదు మేరకు హత్య నేరం కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వై.సైదులు తెలిపారు.



# స్వామి వారిని దర్శించుకున్న రాచకొండ, రామగుండం సీపీలు

*కాళేశ్వరం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ బ్యారేజీ సందర్శనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల బృందం, ఎమ్మెల్యేల బృందానికి బందోబస్తుకు వచ్చిన రాచకొండ సీపీ తరుణ్ జోషి, రామగుండం సీపి ఎం.శ్రీనివాస్ కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. కాగా ఆలయ అర్చకులు సీపీలకు రాజగోపురం నుండి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శుభానంద దేవి అమ్మవారి



ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఇరువురు సీపీలకు స్వామి వారి శేషవస్త్రాలతో తీర్థప్రసాదాలను



అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.




## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బిజేపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సత్యపాల్ రెడ్డి

*చిట్యాల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*



మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన బిజేపి సీనియర్ నాయకుడు బిల్లా సత్యనారాయణ రెడ్డి తల్లి భాగ్యమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న బిజేపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సత్యపాల్ రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, భాగ్యమ్మ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బిజేపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, నాయకులు మండల రాఘవరెడ్డి, సాంభశివా రెడ్డి, యాదగిరి తదితరులు ఉన్నారు.

## మైలారం, కర్కపల్లి రెవెన్యూ గ్రామాల పరిధిలో మీసేవా కేంద్రం ఏర్పాటు చేయాలి

*గణపురం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*



మండలంలోని మైలారం, గాంధీనగర్, కర్కపల్లి, లక్ష్మారెడ్డిపల్లి గ్రామాలను అనుసంధానం చేసుకొని కొత్తగా మీసేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తహశీల్దార్ మురళీధర్ రావుకు ధర్మ సమాజ్ పార్టీ తరపున వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా గణపురం మండల ధర్మ సమాజ్ పార్టీ సభ్యుడు కోగిల జతిఏందర్ మాట్లాడారు. నాలుగు గ్రామాల ప్రజలు, విద్యార్థులు, రైతులు, రెవెన్యూ అవసరాల దృష్ట్యా మీసేవా కేంద్రాల ద్వారా అందించే అన్ని సర్వీసులను ఉపయోగించుకోవాలంటే గత కొన్ని సంవత్సరాల నుండి మండలకేంద్రాల్లో ఉన్న మీసేవా కేంద్రాలకు వెళ్లడానికి దూరం వెళ్లాల్సి వస్తుందని తెలిపారు. గ్రామాల ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నాలుగు గ్రామాలకు మీసేవా కేంద్రంను ఏర్పాటు చేయాలని తహశీల్దార్‌కు వినతి పత్రంను అందజేశారు. కార్యక్రమంలో కుర్రి స్వామి, జిల్లా సోషల్ మీడియా బాధ్యులు పొనగంటి సతీష్, మార్క వినయ్ గౌడ్ పాల్గొన్నారు.

## వేతన బకాయిలను వెంటనే చెల్లించాలి

**-సమ్మెకు అనుమతి కోరుతూ సూపరిండెంట్‌కు వినతి**

*చిట్యాల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

పెండింగ్ పడిన వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని మెడికల్ అండ్ ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ నాయకులు కటుకూరి నరేందర్, అంకం కిషోర్, బిట్ల రమణ, గురుకుంట్ల కిరణ్‌లు డిమాండ్ చేశారు. ఈమేరకు ఈనెల 16న తలపెట్టనున్న సమ్మెకు అనుమతి కోరుతూ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ తిరుపతికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..సామాజిక ఆసుపత్రిలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, శానిటేషన్ సిబ్బందికి గత మూడు నెలలుగా వేతనాలు సకాలంలో అందడం లేదని, ఈపీఎఫ్, ఈఎస్ఐలను ఏజెన్సీలు కట్టకుండా శ్రమ దోపిడి చేస్తున్నారని ఆరోపించారు. ట్రేడ్ యూనియన్ నాయకత్వం పిలుపు మేరకు ఈనెల 16న సమ్మెబాట పట్టనున్నట్లు వారు తెలిపారు. సమ్మెకు మద్దతు పలికేందుకు తమకు అవకాశం కల్పించాలని ఆసుపత్రి సూపరిండెంట్‌కు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో కే.రాజేష్, పుల్ల సతీష్, పాల శంకర్, ఆరేపల్లి శశి తదితరులు పాల్గొన్నారు.



## పేదల పోరాట నాయకుడు అమరజీవి తాండ్రకుమార్

**-ఎంసిపిఐ(యు) కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి**

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*



పేదల పక్షాన ఇండ్లు, ఇళ్ల స్థలాలు కనీస వసతులు సదుపాయాల కోసం నిరంతరం ప్రతిపాదించిన నాయకుడు ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ తండ్రకుమార్ అని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి పిలుపునిచ్చారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అమరజీవి తాండ్రకుమార్, ద్వితీయ వర్ధంతి కరపత్రాలను జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, డివిజన్ నాయకులు కేశెట్టి సదానందం, మండల కార్యదర్శి జన్ను రమేష్‌లతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీతి నిజాయితీ విలువలతో పేదల పక్షాన పోరాడి ప్రతి ఒక్కరు ప్రజల గుండెల్లో నిలిచిపోతారని అలాంటి మహనీయుడే కామ్రెడ్ తాండ్ర కుమార్ అని హైదరాబాద్ పట్టణంలో పదు సంఖ్యలో గుడిసె వాసులు పోరాటాలు చేసి వేలాది మందికి ఆశ్రయం కల్పించి అనేక ఆటుపోట్లు ఎదుర్కొని ఎన్ని ఆటంకాలు ఎదురైనా ఎదురొడ్డి పోరాడిన గొప్ప కమ్యూనిస్టు నేత అని సామాజిక వర్గ పోరాటాలను ముందుకు తీసుకెళ్లడంలో అహర్నిశలు కృషి చేశారని అలాంటి మహనీయుని ద్వితీయ వర్ధంతి ఈ నెల 14న మియాపూర్‌లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బిచ్చానాయక్, సాంబయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## సిద్దార్థలో ఘనంగా స్వయం పరిపాలన వేడుకలు

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని సిద్దార్థ గురుకుల హైస్కూల్లో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలను బోధించడం జరిగింది. డీఈవోగా గుగులోతు చిత్రజ, ఎంఈవోగా బానోతు సుమన్, పాఠశాల ఛైర్మన్‌గా గొడుగు స్నేహిత, ప్రిన్సిపాల్‌గా కుండె అఖిల్, వైస్ ప్రిన్సిపాల్గా జాటోతు అంజలిలు వ్యవహరించారు. ఈ సందర్భంగా సిద్దార్థ ప్రిన్సిపాల్ అండే కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి చదువుల్లో రాణించాలన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జక్కుల జగదీశ్వర్, మేడి రమేష్‌గౌడ్, కృష్ణమోహన్, వేణుగోపాల్, వైనాల రాజు, పొన్నం రమేష్, ఆరె రాజు, వీరాచారి, బాలరాజు, వెంకటేశ్వర్లు, కుమార్, శ్రీనివాస్, సృజనా, కవిత, పద్మ, రోజా, స్వప్న, దివ్యజ్యోతి, స్రవంతి, శైలజ, సునీత, సంధ్య, మౌనిక, రజిత, తదితరులు పాల్గొన్నారు.

## సమాన పనికి సమాన వేతనం కల్పించాలి

**-పండిత పరిషత్ మండల అధ్యక్షులు ఆలోత్ ప్రతాప్**

*కాటారం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

తెలంగాణలోని భాష పండితులకు, వ్యాయామ ఉపాధ్యాయులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర వేతన సవరణ కమిటీ(పిఆర్‌సి) ఛైర్మన్‌కు విన్నవించినట్లు మంగళవారం పండిత పరిషత్ మండల అధ్యక్షులు ఆలోత్ ప్రతాప్ ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలలో పని చేస్తున్నటువంటి తెలుగు, హిందీ, ఉర్దూ, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రమ దోపిడికి గురవుతూ. వెట్టిచాకిరి చేస్తూ మూడు దశాబ్దాలుగా సమాన పనికి సమాన హోదా, సమాన పనికి సమాన వేతనం అంటూ పోరాటం చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వ హయంలో భాషా పండితులందరూ స్కూల్ అసిస్టెంట్‌లే అంటూ ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా హామీ ఇచ్చి అమలు చేయలేక పోయిందన్నారు. కొన్ని కోర్టు చిక్కుల వల్ల భాషా పండితులు ఇప్పటికీ పదోన్నతులను పొందలేకపోయారన్నారు. కావున తెలంగాణలోని భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల చిరకాల స్వప్నం అయిన పదోన్నతి సుమారు 20సంవత్సరాలుగా ఒకే కేడర్‌లో పని చేస్తున్న కూడా పదోన్నతికి నోచుకోలేక పోతున్నారని భాషా పండితులు తెలిపారు. కావున తెలంగాణ రాష్ట్ర భాషా పండితులకు, వ్యాయామ ఉపాధ్యాయులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని వేడుకుంటున్నట్లు ప్రకటించారు.

## బాధితున్ని పరామర్శించిన నారాయణ రెడ్డి


*కాటారం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*



మండలంలోని కొత్తపెల్లి గ్రామానికి చెందిన చీర్ల బాపురెడ్డి కుమారుడు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడు తుండగా పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి మంగళవారం వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పారు.

## అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీ అధ్యక్షునిగా ఈర్ల చిన్న

*గణపురం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*



మండలంలోని నగరంపల్లి అంబేద్కర్ సంఘం నూతన కమిటీ ఎన్నిక భూక్య రాజునాయక్ అధ్యక్షతన అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఈర్ల చిన్న, ఉపాధ్యక్షులుగా మొర్రి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా బందారు నాగరాజు, కార్యదర్శిగా మంగ గోపాల్, సహాయ కార్యదర్శిగా భూక్య హరిలాల్, కోశాధికారిగా రాసపల్లి కుమార్, ప్రచార కార్యదర్శిగా మేకల ఓంకార్, విద్యార్థి విభాగం అధ్యక్షులుగా భూక్య రాజు కుమార్, ప్రధాన కార్యదర్శిగా పోరానందుల సిద్దు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ సభ్యులు, అంబేద్కర్ వాదులు అక్కపెల్లి సదానందం, కొడాలి సాంభయ్య, జీడి రాజకుమార్, మేకల సాంభయ్య, వావిలాల మొగిలి, పూజారి సాంభయ్యలు పాల్గొన్నారు.

# పెద్దబడి ప్లేగ్రౌండ్‌ను అక్రమార్కుల నుండి కాపాడండి

## -జీడబ్ల్యూఎంసీ కమీషనర్‌కు ఫిర్యాదు

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

కాజీపేట స్మశానవాటికకు సమీపంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(పెద్దబడి) ప్రభుత్వ బీసీ హాస్టల్, పాఠశాల ప్లేగ్రౌండ్‌కు చెందిన భూమిలో మున్సిపల్ కార్పొరేషన్ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కట్టాడాలు పిల్లర్లు, ప్రహరి నిర్మాణాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ హన్మకొండ జిల్లా అధికార ప్రతినిధి మహమ్మద్ అంకూస్ అన్నారు. గత 50 సంవత్సరాలకు పూర్వ నుండి ఉన్నత ప్రభుత్వ ఉన్నత పాఠశాల(పెద్దబడి, స్కూల్ ప్లేగ్రౌండ్‌కు చెందినటువంటి భూమిలో కొందరు



వ్యక్తులు భూమిని ఆక్రమించుటకు తప్పుడు పత్రాలను సృష్టించి, తప్పుడు ఇంటి నెంబర్లతో తప్పుడు రిజిస్ట్రేషన్‌లను చేసుకొని అక్రమ నిర్మాణాలు, పిల్లర్లు, ప్రహరీలు ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ పాఠశాల భూమిని, స్కూల్లో ప్లే గ్రౌండ్‌కు చెందిన భూమిని అన్యాక్రాంతం చేస్తున్నారన్నారు. గతంలో కూడా ఈ ప్రభుత్వ పాఠశాలకు, స్కూల్ ప్లే గ్రౌండ్‌కు చెందిన భూమిలో కొందరు భూ బకాసురులు అక్రమ వెంచర్లు చేసి ప్లాట్లుగా విక్రయాలు చేసినారని, అదే రీతిలో ప్రభుత్వ పాఠశాల, హాస్టల్‌కు చెందిన భూమిని ఆక్రించుకొనుటకు ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ నిబంధనలకు విరుద్ధంగా పిల్లర్లతో కూడిన ప్రహారీలను గత పది రోజులుగా నిర్మిస్తున్నారని వెంటనే ప్రభుత్వ నిబంధనలకు నిర్మిస్తున్న నిర్మాణాలను తొలగించి పాఠశాల భూమిని కాపాడాలని మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందించారు.

# గుంటూరుపల్లి హైస్కూల్‌లో బేటి బచావో బేటి పడావో

*పర్వతగిరి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*



మండలంలోని గుంటూరుపల్లి హైస్కూల్, పిఎస్‌లో బేటి బచావో, బేటిపడావో కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం బేటిబచావో-బేటిడావో పథకంలో భాగంగా మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్ట్ రమాదేవి బాల సభ, ప్రైమరి స్కూల్‌లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. లింగ వివక్షత, బాలికల సెక్స్‌రేషియో, లింగసమానత్వం, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్, ఫోక్సో యాక్టు, స్మార్ట్ ఫోన్ ప్రయోజనాలు, చైల్డ్ రైట్స్, హెల్ప్‌లైన్ నెంబర్స్ 1098, 181, 100, 14567, 155326, 1930 నెంబర్ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరి మమత, ప్రధానోపాధ్యాయులు కే.సాంబయ్య, ఎంపిపిఎస్ హెచ్ఎం కే.శ్రీనివాస్, ఉపాధ్యాయులు హెల్త్ డిపార్టుమెంట్ ఏఎన్ఎం, ఆశా, ఏడబ్ల్యూటీఎస్ పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా స్థాయి ఇంగ్లీషు డ్రామా పోటీలు


*ప్రభాతవార్త-సుబేదారి:*



హనుమకొండలోని సామజగన్మోహన్‌రావు స్మారక భవన్‌లో నిర్వహించిన ఈ జిల్లా స్థాయి పోటీలను వరంగల్ జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సారయ్య, రిటైర్డ్ డిప్యూటి ఈవో సోమయ్య జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. డ్రామా పోటీల్లో అత్యద్భుతమైన ప్రతిభ కనబర్చిన దేశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు, శ్రేయ, వరుణ్, హరిత, వర్షిణి, విశ్వాణి, గైడ్ టీచర్ భూముల రాజేష్‌ని అవార్డు, సర్టిఫికెట్స్‌తో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీషు లాంగ్వేజ్ టీచర్ అసోసియేషన్ (ఈఎల్‌టీఏ) రాష్ట్ర అధ్యక్షుడు టి.వెంకటేశ్వరరావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు వంగల లక్ష్మణ్, సంఘ బాధ్యులు పూల శ్రీనివాస్, వంశీ మోహన్ పాల్గొన్నారు.

# నగర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రికి వినతి

*ప్రభాతవార్త- బాలసముద్రం:*




వరంగల్ నగర అభివృద్ధికి వేయిస్థంబాలు గుడి అభివృద్ధి కోసం కూడాకు నిధులు కేటాయించాలని కేంద్ర సాంస్కృతిక పర్యాటక శాఖమంత్రి కిషన్‌రెడ్డిని కాంగ్రెస్ నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించారు. మంగళవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా కాంగ్రెస్ నేతలు హన్మకొండ వేయి స్థంబాలు గుడిలో, వేయి స్థంబాల గుడి కళ్యాణ మండపం పనులను పర్యవేక్షించడానికి వచ్చిన కేంద్ర సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రిని కలిసి నగర అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. తెలంగాణలో హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ అతిపెద్ద పట్టణం, ఇటీవల వరంగల్ పట్టణం వేగంగా అభివృద్ధి చెందింది. ప్రజల అవసరాల కోసం మారుతున్నా కాలానికి అనుగుణంగా ఇన్‌ఫ్రా, ప్రాథమిక పనులు, అభివృద్ధి ఎంతో అవసరం. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 408 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించింది. అందుకోసం పర్యాటక రంగం, నీటి సరఫరా, వరద సంబంధిత పనులను మెరుగు పరచడానికి వివిధ పథకాలలో నిధులు మంజూరు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అభివృద్ధి పనులను మేరుగు పరచడానికి అమృత్ పథకం కింద రూ.630 కోట్లు స్మార్ట్ సిటీ మిషన్ పథకం కింద 230 కోట్లు, టూరిజం డెవలప్మెంట్ పథకం కింద 30 కోట్లు, వరద సంభందిత పనులకు 300 కోట్లు వీలైనంత తొందరగా నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ మహమ్మద్ అజీజ్‌ఖాన్, టిపిసిసి కార్యదర్శి ఈవి.శ్రీనివాసరావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, టిపిసిసి ఎస్‌సి డిపార్టుమెంట్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎంపి ఆనంద్, నాయిని లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# మోడి విధానాలపై ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె

## -ఏడిఆర్‌కు సమ్మె నోటీసు ఇచ్చిన యూనియన్ నాయకులు

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



మోడీ కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16న కార్మిక సమ్మె, గ్రామీణ బంద్ నిర్వహించడం జరుగుతుందని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రైతాంగ మోడి తెచ్చిన మూడు రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, పదమూడు నెలలుగా డిల్లీ రాజదానిని కేంద్రంగా చేసుకొని పెద్ద ఎత్తున పోరాడిన ఫలితంగా మోడి ప్రభుత్వం రైతు వ్యతిరక చట్టాలను రద్దు చేస్తున్నామని ప్రకటించిన సందర్భంగా ఇచ్చిన అనేక హామీలను తుంగలో తొక్కారని గుర్తు చేశారు. మోడి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా జరిగే కార్మిక పారిశ్రమిక సమ్మెను గ్రామీణ భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యాక్షులు మెట్టు రవి, సిఐటియు యూనియన్ నాయకులు ఎస్.సురేష్, యస్ రఘులు పాల్గొన్నారు.

# వరంగల్ బస్, రైల్వే స్టేషన్‌కు వెళ్లే వాహనాల దారి మళ్లింపు

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

వరంగల్ బస్, రైల్వే స్టేషన్‌కు వెళ్లే బస్సులను మళ్లింపు మార్గం ద్వారా నడుపుతున్నట్లు హనుమకొండ ఆర్టీసి డిపో మేనేజర్ భూక్య ధరమ్‌సింగ్ తెలిపారు. మేడారం జాతర-2024ను పురస్కరించుకొని వరంగల్ రైల్వే స్టేషన్ వద్ద ఉన్న తాత్కలిక బస్‌స్టేషన్ వద్ద నుంచి ప్రత్యేక బస్సులు ఈ నెల 18 నుండి నడవడం జరుగుతుందన్నారు. ఇందుకు గాను అన్ని ఏర్పాట్లు చేసే క్రమంలో వరంగల్ బస్టాండ్ నుంచి నడుపుతున్న 1వ, 11వ నెంబర్ బస్సులు వయా కాశిబుగ్గ ద్వారా నడపడం జరుగుతుందని తెలిపారు. హంటర్ రోడ్డు ద్వారా నడుపుతున్న 3వ నెంబర్ బస్సులు వరంగల్ అండర్ బ్రిడ్జి వరకు మాత్రమే నడపడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయాన్ని ప్రయాణికులు గమనించి తమకు సహకరించాలని డీఎం కోరారు. మేడారం ప్రత్యేక బస్సులు నడపడానికి ప్రయాణికులకు అన్ని సౌకర్యాలు కల్పించే క్రమంలో వరంగల్ రైల్వేస్టేషన్ ముందు రోడ్డును వరంగల్ ట్రాఫిక్ పోలీసుల సహకారంతో దారి మళ్లించడం జరిగిందన్నారు. కావున వరంగల్ బస్టాండ్ నుంచి వరంగల్ చౌరస్తా వైపు ఎలాంటి ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ఇతర వాహనాలు కూడా వెళ్లడానికి అవకాశం లేదన్నారు. అంతేకాకుండా వరంగల్ వెంకట్రామా థియేటర్ నుండి రాంకీ ద్వారా వరంగల్ చౌరస్తా వైపు కూడా ఎలాంటి వాహనాలు పోవడం కుదరదన్నారు. ఈ మళ్లింపు ఈ నెల 13 నుండి 25 వరకు కొనసాగుతుందని ఈ విషయాన్ని గమనించి ప్రజలు తమకు సహకరించాలని డీఎం భూక్య ధరంసింగ్ కోరారు.




# హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్ విభాగంలో రజని బిల్యూకారికి డాక్టరేట్

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :*

కేయూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అండ్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్ విభాగంలో రజని బిల్యూకారికి డాక్టరేట్ ప్రకటించినట్లు తెలిపారు. దామెర గ్రామం ఎల్కతుర్తి మండలానికి చెందిన ఆమె మాట్లాడుతూ కార్మిక కుటుంబ నేపథ్యం ఉన్నందువలన "గ్రీవెనస్ ప్రొసిజర్ ఇన్ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్-ఎ స్టడీ" అనే అంశంపై ప్రొ. పి.మనోహ ర్‌రావు ఆధ్వర్యంలో పరిశోధన పూర్తి చేసినట్లు



పేర్కొన్నారు. భవిష్యత్‌లో కార్మికుల కోసం, బాలికల విద్య కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. గతంలో పలు జాతీయ అంత ర్జా తీయ సదస్సులలో పాల్గొని పరిశోధన పత్రాలను సమర్పించారు. ఈ విషయమై పలువురు అధ్యాప కులు, పరిశోధకులు, శ్రేయోభి లాషులు అభినందనలు తెలిపారు.

# అద్భుత ప్రతిభ కనబరిచిన కేజీబివి విద్యార్థినులు

*ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:*
స్థానిక ఐటిడిఏ గిరిజన భవన్‌లో ఈనెల 11న జరిగిన రాష్ట్ర స్థాయి 6వ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో స్థానిక కస్తూర్బాగాంధీ పాఠశాల విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచి తమ సత్తా చాటుకున్నారు. వివిధ విభాగాల్లో స్టేట్ లెవల్ సర్టిఫికెట్స్ మరియు 21 గోల్డ్ మెడల్స్, 11 సిల్వర్ మెడల్స్, 5 కాపర్ మెడల్స్ సాధించారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో అట్టి మెడల్స్‌ను స్పెషల్ ఆఫీసర్ మడె అరుణ వ్యాయామ ఉపాధ్యాయురాలు ఎట్టి స్వరూప, కోచ్ అబ్బు మాస్టర్‌ల ఆధ్వర్యంలో విద్యార్థినులకు అందజేశారు.



# అడవికి దగ్గర చదువుకు దూరం

**వెంకటాపూర్ అడవిలో ఏడు గుంపులు**

**విద్యాబుద్ధులకు నోచుకోని గుత్తికోయ పిల్లలు**

**ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు**

**గుత్తికోయ పిల్లల విద్యాభివృద్ధికి కృషిచేయాలి**

*ములుగు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :*
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం సమీప అటవీ ప్రాంతంలో నివాసం ఉంటున్న గుత్తికోయ పిల్లలు విద్యాబుద్ధులకు దూరమవుతున్నారు. ఒక్క వెంకటాపూర్ మండలంలోనే ఏడు గుంపుల్లో కలిపి సుమారు 300 మందికి పైగా పిల్లలు ఉన్నారు. వీరంతా అడవుల్లో ఉండటం మూలాన పాఠశాలలకు వెళ్లలేక చదువుకు దూరమవుతున్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో చదువు నేర్పించేందుకు చర్యలు తీసుకుంటున్నప్పటికీ సరైన వసరులు, వసతులు లేకపోవడం ఒక కారణం అయితే అడవి సమీప గ్రామాలలోని పాఠశాలలకు వచ్చి చదువు నేర్చుకునేందుకు ఆసక్తి కనబరుచడం లేదు. నిత్యం అడవుల్లో జీవనం సాగిస్తూ అడవుల్లో దొరికిన పండ్లు ఫలాలను తింటూ ఆటవిక జీవనం సాగించే గుత్తికోయ లు నాగరిక సమాజానికి దూరంగా ఉంటారు. అటవీ ప్రాంతంలో ఉంటున్న చోట గుడిసెలు వేసుకొని అక్కడే పోడు చేసుకొని వరి, మొక్కజొన్న, కూరగాయలు వారి కుటుంబాలకు సరిపడ సాగుచేసుకుంటారు. అడవిలో ఉంటూనే సమీప గ్రామాల్లో ఉన్న రైతులకు వ్యవసాయకూలీ పనులకు వెళ్తి జీవనం కొనసాగిస్తారు. పట్టి పీడిస్తున్నప్పటికీ చెట్ల వసర్లు, చెట్ల వేర్లపైనే ఆధారపడి స్వంత వైద్యం చేసుకొని ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. ప్రభుత్వ అధికారులు, సామాజిక వేత్తలు, వైద్య సిబ్బంది, పోలీసులు పిల్లలు ఉన్నారు. జవహర్ నగర్ రోలు బండలో 27 కుటుంబాలు ఉండగా 45 మంది పిల్లలు, తొర్ర చింతల పాడులో 25 కుటుంబాలు 30 మంది పిల్లలు, నండిపాడులో 30 కుటుంబాలు ఉండగా, 45 మంది పిల్లలు ఉన్నారు. అడవిరంగాపురం గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో బండ్లపాడులో 30 మంది కుటుంబాలు ఉండగా 45 మంది పిల్లలు, మద్దిమడుగు లో 40 కుటుంబాలు ఉండగా 60



వారికి అవగాహన కల్పించినప్పటికీ గుత్తికోయలు అడవులను విడిచిపెట్టి గ్రామాలలో నివాసం ఉండేందుకు ఇష్టపడటం లేదు. వెంకటాపూర్ ఎస్సై చల్లరాజు గుత్తి కోయ పిల్లలకు విద్యా బుద్దులు నేర్పించేందుకు కొంత మంది విద్యావేత్తలు, సామాజిక వేత్తలు, ట్రస్టు వాళ్ళతో మాట్లాడి తగిన ఏర్పాట్లకు చర్యలు తీసుకునేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నారు. మంది పిల్లలు ఉన్నారు. అయితే జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని, క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి ఆదేశం మేరకు వెంకటాపూర్ మండల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అప్పటి వెంకటాపూర్ స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ జనగాం బాబురావు, సీఆర్పీ కుమార్ పాడియా తొర్ర చింతలపాడు, బండ్లపాడు, మద్దిమడుగు గుత్తికోయల పిల్లల సర్వే జరిపారు. రోలు బండ గుత్తికోయ గూడేంకు చెందిన పిల్లలను లింగాపూర్ పాఠశాలకు వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. బండ్లపాడు గుత్తికోయల పిల్లలకు విద్యాబుద్దులు చెప్పేందుకు అక్కడ ఒక పాఠశాల ఏర్పాటు చేసినప్పటికీ ఆశించిన ఫలితం రాబట్టలేకపోయారు. అయితే గుత్తికోయ గుంపుల పిల్లలు మండలంలో అనేక మంది ఉన్నారు. వారందరిని విద్యావంతులుగా చేయాలంటే ప్రతి గూడెంలో పాఠశాల ఏర్పాటు చేసి ఒక ఉపాధ్యాయుడిని నియమించాల్సి ఉంది.

**ప్రభుత్వంతో పాటు, స్వచ్ఛంద సంస్థలు సామాజిక వేత్తలు ముందుకు రావాలి...**

వెంకటాపూర్ మండలంలో అటవీ ప్రాంతంలో నివాసం ఉంటున్న గుత్తికోయ పిల్లలకు విద్యను అందించేందుకు ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, సామాజిక వేత్తలు ముందుకు రావాలని పలువురు కోరుతున్నారు. సమాజానికి దూరంగా ఉంటూ నాగరిక జీవనానికి దరిచేరకుండా ఇంకాఅనాగరిక జీవనంలో కొనసాగుతున్న గుత్తికోయలకు అవగాహన కల్పించి వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



గుత్తికోయల సంక్షేమం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నప్పటికీ వారు వారి సాంప్రదాయాలు, కట్టుబట్లకు లోబడి ఉండటంతో ఆధునిక సమాజంలో భాగస్వాములు కాలేకపోతున్నారు. సరైన వైద్యం అందక, ఆరోగ్యం క్షీణించడం, రక్తహీనత వంటి ఎన్నో అనారోగ్య సమస్యలు పోలీసులు సేకరించిన సమాచారం మేరకు వెంకటాపూర్ మండలంలోని అటవీ ప్రాంతంలో రామకిష్టాపూర్ ఊట్ల తోగులో 42 గుత్తికోయ కుటుంబాలు ఉండగా 60 మంది పిల్లలు ఉన్నారు. అందుగుల మీది చాకలిరేవులో 25 గుత్తికోయ కుటుంబాలు ఉండగా 40 మంది

# ములుగు వార్త

# ఐటిడిఏ పీవో బదిలీ

*ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:*
సమగ్ర గిరిజనాభివృద్ధి (ఐటిడీఏ) ప్రాజెక్టు అధికారిగా విధులు నిర్వహిస్తున్న అంకిత్ (ఐఎఎస్)ని నిజామాబాద్ అడిషనల్ కలెక్టర్‌గా బదిలీ చేయడం జరిగింది. నూతన ప్రాజెక్టు అధికారిగా చిత్ర మిశ్రా (ఐఎఎస్‌ను) నియమించినట్లు ఉత్తర్వులు.

# సేవాలాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**జయంతి రోజున సెలవు దినంగా ప్రకటించాలి**

**జయంతి వేడుకలకు రూ.10 కోట్లు కేటాయించాలి**

**బిఎస్‌పి ములుగు ఇంచార్జీ భూక్య జంపన్న నాయక్**

*ములుగు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :*



సంత్ సేవాలాల్ 285 జయంతి వేడుకలను ప్రభుత్వం ఘనంగా నిర్వహించాలని, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని ములుగు బిఎస్పి నియోజకవర్గ ఇంచార్జీ భూక్య జంపన్న నాయక్ అన్నారు. సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వం ఆ రోజున సెలవు దినంగా ప్రకటించాలని తెలిపారు. జయంతి వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించేందుకు ఒక్కో నియోజకవర్గానికి రూ. 20 లక్షల చొప్పున మొత్తం రూ. 10 కోట్లు నిధులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి బంజార బిడ్డ ఇంటి ముందు సేవాలాల్ మహారాజ్ ని స్మరిస్తూ భోగ్ నిర్వహించాలని తెలిపారు. సేవాలాల్ జయంతి వేడుకలను ఫిబ్రవరి 15 వ తేదీ నుండి అన్ని మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు. జయంతి ఉత్సవాలను ఊరూరా, వాడవాడలా ప్రతి ఒక్కరు జరుపుకోవాలని, దానికి తగిన విధంగా తన వంతు సహకారం అందిస్తానని భూక్య జంపన్న నాయక్ తెలిపారు.

# డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

## ఆవిష్కరించిన మారం జగదీశ్వర్

**హాజరైన ప్రొఫెసర్ హర గోపాల్**

*ములుగు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :*




హైదరాబాద్ నాంపెల్లి టీఎస్టీవోస్ భవన్‌లో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో టీఎస్టీవోస్ యూనియన్ కేంద్ర సంఘం నూతన 2024 డైరీ, క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ హరగోపాల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో టీఎస్టీవోస్ యూనియన్ కేంద్ర సంఘం ముందున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్టీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు, జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి. శ్రీవాణి, రాష్ట్ర అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు సెంట్రల్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# అడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలి సీడీపీవో పద్మావతి

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13:**
అడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యాబుద్ధులు నేర్చుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో గంధం పద్మావతి అన్నారు. మంగళవారం ప్రాజెక్టు అనుముల పరిధిలోని హాలియా కేజీబీవీ పాఠ శాల, జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బాలికలకు బేటీ బచావో, బేటీ పడావో అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈసందర్భంగా న్యూట్రిషన్ వివరాలు, సెల్ఫ్ డిఫెన్స్, ఉమెన్ ట్రాఫికింగ్ గురించి తెలి యజేశారు. అదే విధంగా రక్తహీనత రాకుం డా రాగిజావలాంటి మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అమ్మాయిల అభి వృద్ధికి ఆటంకంగా ఉన్న బాల కార్మికత, హత్యాచారాలు, బాల్య వివాహాలు నిరక్షరాస్యత పై బాలికలకు అవగాహన కల్పించారు. అదే విధంగా బాలికలు రోజు యోగా, ధ్యానం చేయడం వల్ల శారీరక వ్యాయామం, మానసిక ప్రశాంతత, చురుకుదనం, ఎక్కువగాఉంటుందన్నారు. అనంతరం వ్యాస రచన పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో



ఏసీడీపీవో సువర్ణ, సూపర్‌వైజర్ కె.ర మాదేవి, పాఠశాల హెచ్ఎమ్ కృష్ణమూర్తి, పీటీ వెంకట్‌రాంరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ హైమావతి, అధ్యాప సిబ్బంది, విద్యార్థులు, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల టాలెంట్‌ను వెలికితీయడానికే ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13:**
విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికే ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ అని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కోరే రమేష్ అన్నారు. మంగళవారం హాలియా జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఈనెల 18వ తేదీన నిర్వహించే ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్‌ని ప్రశ్నా కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈపోటీ ప్రపంచంలో విద్యార్థులు గెలవాలంటే కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యం వైపు ముందు కెళ్లాలని విద్యార్థులకు ఈటాలెంట్ టెస్ట్ ఎంతో ఉపయో గపడుతుందని అన్నారు. విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా ప్లాన్ ప్రకారం చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. ఇంకా మరింత సమాచారంకొరకు ఎస్ఎఫ్ఐ కార్యాలయ ఫోన్ నెంబర్ 9559801351, 9010679628



నెంబర్‌ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు దోస పాటి నవీన్, ఖమ్మంపాడు సాయి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ బహిరంగ సభకు భారీగా తరలివెళ్లిన నాయకులు, కార్యకర్తలు

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13:**
నల్లగొండలో నిర్వహించే కేసీఆర్ భారీ బహిరంగ సభకు నాగార్జునసాగర్ నియోజకవర్గం ఉంచి రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఈసందర్భంగా హాలియాలో మాజీ ఎమ్మెల్యేలు జాజుల సురేందర్, నోముల భగత్‌లు జెండాను ఊపి ప్రారంభించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు, రైతులతో కలిసి డీసీఎంలో నల్లగొండకు తరలివెళ్లారు.



## ప్రజాస్వామ్య బద్దంగా రాష్ట్ర గీతాన్ని ఏర్పాటు చేయాలి

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13:**
ప్రజాస్వామ్య బద్దంగా రాష్ట్ర గీతాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర గీత రచయితలలో ఒకరైన శ్రీకళ రాం మూర్తి ప్రభుత్వాన్ని కోరా రు. మంగళవారం ప్రజా స్వా మ్య బద్దంగా రాష్ట్ర గీతా న్ని ఏర్పాటు చేయాలని హాలియాలోని గాం ధీ విగ్రహం నిరసన చేపట్టారు. రాష్ట్ర గీతంపై పునరాలోచన చేసి రాష్ట్ర గీతాన్ని 2014 జూన్‌కు ముందు ఉన్న గీతాలలో అర్హత ఉన్న గీతాలన్నింటిని కూడా పరిగణలోకి తీసుకొని ప్రజాస్వామ్యబద్దంగా రాష్ట్ర గీతాన్ని ప్రకటించాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## గ్రామీణబంద్‌ను విజయవంతం చేయాలి

**కట్టంగూర్,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:** ఈనెల 16వ తేదీన జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలని పలువురు నాయకులు కోరారు. మంగళవారం మండలంలోని ఈదులూరులో ఈనెల 16న జరిగే గ్రామీణ భారత్‌బంద్ పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ సర్పంచి పున్న ఆగయ్య, ఎఐకెఎంఎస్ నాయకులు బూరుగు సత్తయ్య, మురారి మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమం

**పెద్దవూర, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో మంగళవారం సీతారామచంద్రస్వాముల బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని మహా అన్నదాన కార్యక్రమాన్ని మాజీ జడ్పీవైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కులమతాలకు అతీతంగా, పార్టీలతీతంగా ప్రజలు భక్తి శ్రద్ధలతో పండగలు జాతరలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. అన్నదానానికి సహకరించిన కర్నాటి పాపిరెడ్డి కవితలను అభినందించారు. సుమారు 2వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, పబ్బు గిరి, కర్నాటి మదుసూదనరెడ్డి, పూర వెంకన్న, కిలారి మురళి, జానిరెడ్డి కర్నాటి సైదిరెడ్డి కర్నాటి లక్ష్మారెడ్డి, శ్రీరాములు, నాగార్జున, శ్రీధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గాయాలు

**మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**
మిర్యాలగూడ మండలం కిష్టాపురం గ్రామ సమీపంలో కారు అదుపు తప్పి ఐదుగురికి స్వల్ప గాయాలు అయ్యాయి. రూరల్ ఎస్ఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని ఉప్పల్‌కు చెందిన మహేందర్‌రెడ్డి తన వాహనంలో ఐదుగురుతో కలిసి చెన్నై నుండి హైదరాబాద్‌కు వెళ్తున్నారు. ఈ క్రమంలో కిష్టాపురం గ్రామం వద్ద నార్కట్‌పల్లి-అద్దంకి హైవేపై వాహనం అదుపు తప్పి డ్రైవర్ మహేందర్‌రెడ్డి సహా నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## బదిలీపై వెళ్లనున్న మండల పంచాయతీ అధికారికి సన్మానం

**మునుగోడు,13ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



బదిలీపై వెళ్లనున్న మండల పంచాయతీ అధికారి కె. సుమలత రెడ్డికి వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఘన సన్మానం నిర్వహించారు. మంగళవారం మండల అభివృద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి కర్నాటి స్వామి యాదవ్ హాజరై మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా మండలానికి ఉత్తమ సేవలు అందించారని అన్నారు. జిల్లా స్థాయిలో మునుగోడు మండలాన్ని ప్రథమ స్థానంలో ఉంచడంలో ఆమె చేసిన కృషి ఎనలేనిదని అన్నారు.మండల పంచాయతీ అధికారి సుమలత రెడ్డి బదిలీపై ఇతర మండలానికి వెళ్లడం బాధాకరం అన్నారు.ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ విజయ భాస్కర్, ఏపివో శ్రీను,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ ఉద్యోగులు, కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్‌ఆర్‌సి సభ్యులకు స్వాగతం పలికిన తహశిల్దార్

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**



నల్లగొండ జిల్లాలో మూడు రోజుల పర్యటన మరియు వివిధ కార్యక్రమాలలో పాల్గొనడానికి విచ్చేసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ సభ్యురాలు విజయభారతి సయానీకి మంగళవారం నార్కట్‌పల్లి వివేరా హోటల్ వద్ద మండల తహశిల్దార్ పద్మ ప్రోటోకాల్ నిమిత్తం స్వాగతం పలికి ఆహ్వానించారు.వారి వెంట హౌసింగ్ పిడి రాజ్‌కుమార్, సిడిపిఓ హరిత, ఆర్ఐ తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:**
గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య అన్నారు. మంగళ వారం గ్రామపంచాయతీ ఈవో వీరబాబుకి సమ్మె నోటీస్ అంద జేశారు. సంస్థలను వారు జేబు సంస్థలుగా ఉపయోగించుకుని



వాటి స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వసుకుల అలివేలు, కుంభం ముత్యాలు, మంగమ్మ, అందుగుల పూలమ్మ, రాములమ్మ, సువర్ణ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష కోట్ల ప్రజాధనం దుర్వినియోగం అయ్యింది

**-తెలంగాణ ప్రజలకు వాస్తవాలను చూపేందుకే మేడిగడ్డ వచ్చాం**
**-కాళేశ్వరం ప్రాజెక్టుతో జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాలకు చుక్కనీరు అందలేదు..**
**-ప్రాజెక్టు లోపాలు బయటపడతాయనే భయంతోనే బిఆర్ఎస్ నేతలు రాలేదు**
**-రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

*కాటారం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

కాళేశ్వరం ప్రాజెక్టుతో జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాలకు చుక్క నీరందలేదని, రూ.లక్ష కోట్ల ప్రజాధనం దుర్వినియోగం అయ్యిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రుల బృందం, ఎమ్మెల్యేలతో జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం లోని అంబట్‌పల్లి వద్ద గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కుంగిన మేడిగడ్డను పరిశీ లించిన అనంతరం శ్రీధర్ బాబు మాట్లాడారు. తెలంగాణ ప్రజలకు వాస్త వాలు చూపెట్టుందుకే మేడిగడ్డకు వచ్చా మని అన్నారు. డిజైన్ నిర్మాణ లోపాలతో ప్రాజెక్టు ఎందుకు పనికి రాకుండా పోయిందన్నారు. గత ప్రభుత్వం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో రూ.వేల కోట్ల జనం సోమ్ము వృధా అయ్యిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. విజిలెన్స్ ఎంక్వైరీ తరువాత కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన వాస్త వాలను చూపెట్టాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించినట్లు తెలిపారు. రాష్ట్ర శాసన సభలో అన్ని పార్టీల ఎమ్మెల్యేలను మేడి గడ్డకు ఆహ్వానించామని తెలిపారు. ప్రాజెక్టులో



కనబడుతున్న బీటలు చూస్తే వాస్తవాలు తెలుస్తాయని అన్నారు. ప్రాజెక్టు లోపాలు బయటపడతాయనే భయంతోనే బిఆర్ఎస్ నేతలు ఇక్కడికి రాలేదని శ్రీధర్‌బాబు విమ ర్శించారు. మొట్ట మొదటి సారి ముఖ్య మంత్రి హోదాలో మా ప్రాంతానికి వచ్చిన రేవంత్ రెడ్డికి మంత్రి శ్రీధర్‌బాబు ధన్యవాదాలు తెలి పారు. వారితో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ధనసరి సీతక్క, పొన్నం ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

# సమాజానికి సేవ చేయడం గొప్ప అవకాశం

**-జిల్లా విద్యాశాఖాధికారి వాసంతి**

*నర్సంపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

నేటి ఆధునిక సమాజంలో సమాజానికి సేవ చేయడం గొప్ప అవకాశమని జిల్లా విద్యాశాఖాధికారిని వాసంతి అన్నారు. గోనె మల్లయ్య మెమో రియల్ టాలెంట్ టెస్ట్ కార్యక్రమాన్ని జిల్లా స్థాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు నర్సంపేట మండలంలోని లక్నెపెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతితో పాటు మెమొంటో అంద జేశారు. ఈ కార్యక్రమం నిర్వాహకుడు గోనె ప్రతాప్ ఆధ్వర్యంలో చేపట్టారు. 17వ గోనె మల్లయ్య మెమోరియల్ టాలెంట్ టెస్ట్ నేపథ్యంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డిఈవో చేతుల మీదుగా చెన్నారావుపేట మండలం సూరిపల్లి పాఠశాల విద్యార్థి చల్లా యశ్వంత్



మొదటి స్థానంలో నిలువగా గోల్డ్‌మెడల్ సాధించి రూ.6వేల నగదు, మెమొంటో అందుకున్నాడు. అలాగే వరంగల్ పట్టణంలోని నరేంద్రనగర్ జీహెచ్ఎస్ విద్యార్థి సురేందర్ రెండవ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించి రూ.4వేల నగదు మెమెంటో చేజిక్కించు కునాడు. కాగా అదే వరంగల్ పట్టణంలోని నరేంద్రనగర్ జీహెచ్ఎస్ విద్యార్థిని వి.మనస్విని మూడవ స్థానంలో నిలిచి రూ.2వేల నగదుతో పాటు మెమెంటోను డీఈవో చేతుల మీదుగా తీసుకున్నారు. లక్నెపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధురి అధ్యక్షతన జరిగిన బహుమతి మహోత్సవ కార్యక్రమంలో డీఈవో వాసంతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ అనేది వారి ప్రతిభను గుర్తిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి మహోన్నత ఆలోచన కలిగి ఉండాలని ఈ సందర్భంగా సూచించారు. నిత్యం సమాజంలో జరిగే సంఘటనల పట్ల మంచి విషయాలను మాత్రమే గ్రహిస్తూ చెడును ద్వేషించాలని తెలిపారు. త్వరలో జరగభోయే పదవ తరగతి పరీక్షల లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని, జిల్లా విద్యాశాఖ అధికారిని వాసంతి విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అతిథి డిసిఈబి సెక్రటరి జి.కృష్ణ మూర్తి, గోనె ఉమాదేవి, పాఠశాల ఉపాధ్యా యులు కొమురయ్య, అర్చన, సారంగ పాణి, భవాని, వివిధ ప్రభుత్వ పాఠశాలల అధ్యాపకులు, దుగ్గొండి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు దోర్నాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు గద్దెల పండుగ ముహూర్తం

**-ఊరి పొలిమేరల్లో ఆనతి కట్టడం**
**-ధ్వజ స్థంభాల ప్రతిష్ఠ**
**-గద్దెలపై ప్రత్యేక పూజలు నిర్వహించిన పూజారులు**
**-పూజార్ల సంఘం అధ్యక్షుడు జగ్గారావు ఆధ్వర్యంలో నిర్వహణ**
**-మేడారం, కన్నెపెల్లిలో దేవతల పండుగ**

*మేడారం, ప్రభాతవార్త :*

మహాజాతరకు ఇంకా ఏడు రోజులే మిగిలి ఉంది. మళ్ళీ బుధవారం, తల్లుల రాకకు ఆగమనం. మహాజాతరకు రెండవ ఘట్టమైన మండెమెలిగే పండుగను నేడు బుధవారం నిర్వహి స్తున్నట్లు పూజార్లు తెలిపారు. మేడారంలో పూజార్లు అంతా సమావేశమై ఈ విష యంపై మాట్లాడుకున్నారు. మహ జాతర సమీపి స్తున్నందున బుధవారం రోజున గద్దెలు శుద్ధి చేసే పండుగను నిర్వహించడం ఆనవాయితీలో భాగంగా సాంప్రదాయ ప్రకారంగా చేస్తున్నట్లు తెలిపారు. ఉదయాన్నే భక్తులకు లేవకముందే మంచి నీళ్ళతో సమ్మక్క సారలమ్మ గద్దెలను శుద్ధి చేశారు. పూజార్ల ఇండ్లలోని ఐదుగురు ముత్తైదువులు గద్దెలపై ముగ్గులు వేసి పసుపు, కుంకుమలతో అలంకరణ చేస్తారు. అనంతరం పూజార్లు అంతా గ్రామపెద్ద అయిన పూజార్లలో పెద్ద వారు అయిన సిద్దబోయిన లక్ష్మణరావు తండ్రి ఇంటి నుండి మామిడి తోరణం, దూపదీప నైవేద్యాలతో కదిలి డోలు వాయిద్యాలతో గద్దెలకు చేరుతారు. సమ్మక్క దేవతకు పూజారు చేసి దూపదీప నైవేద్యం ఇచ్చి మొక్కులు సమర్పించుకుంటున్నారు. ఆ తరువాత ఇండ్లలోకి వెళ్లి పూజలు చేసి మహిళలను గద్దెల వద్దకు రావాలని పయనం చేస్తారు. అనంతరం మధ్యాహ్నం ఊరు పొలిమేరల్లో అడవిలోని బోరుక చెట్లను ప్రతిష్ఠ చేస్తారు. మొక్కులు అప్పగించి కోడి పిల్లతో సార ఆరపోస్తారు. అనంతరం ఊరిలోని పోతురాజు, మహాలక్ష్మి, ముత్యాలమ్మ దేవతలకు చీర సారెలు సమర్పించి గ్రామంలోని అందరికి ఎలాంటి వ్యాధులు రాకుండా ఆరోగ్యంగా ఉండాలని కోరుతారు. ఈ కార్యక్రమంలో ఏడుగురు పూజారులు, ఐదుగురు ముత్తై దువులు, ఆలయ కమిటీ పూజారి సిద్దబోయిన అరుణ్‌కుమార్, సిద్దబోయిన అనిల్ కుమార్, మునేందర్, కొక్కెర కృష్ణ, సిద్దబోయిన వసంతరావు, దశరథం, పాపారావు, బోజారావు, జనార్దన్, సిద్దబోయిన బొక్కెన్న తదితరులు ఉంటారు. వీరితో పాటు ఎండోమెంట్ అధికారులు వీరన్న, మదుకర్, రాజేశం, ఉంటారు.

## టెన్త్ విద్యార్థుల ప్రత్యేక తరగతుల సందర్శన

**- డీఈఓ డి.వాసంతి**

*కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :*

వరంగల్ మండలంలోని దేశాయిపేట జీహెచ్ఎస్ స్కూల్ ను డీఈవో డి.వాసంతి మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. టెన్త్ విద్యార్థుల ప్రత్యేక తరగతులను, విద్యార్థులకు అందిస్తున్నటువంటి అల్పాహారం పరిశీలించారు. అదేవిధంగా సాంఘికశాస్త్రం స్టడీ అవర్‌ను పరిశీలించి విద్యార్థులు చదివిన అంశాలను ఏవిధంగా చదివారో ప్రశ్నల ద్వారా సమాధానం రాబట్టారు. విద్యార్థులు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా చదివి జవాబులు రాసే విధంగా ప్రాక్టీస్‌చేయాలని సూచించారు. పాఠశాల పర్యవేక్షణలో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఉపాధ్యాయురాలు పాత్రను పోషించారు. ఈ పర్యవేక్షణలో జిల్లా విద్యాశాఖ అధికారితోపాటు డీసీఇబి సెక్రటరీ జి.కృష్ణమూర్తి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పి.సమ్మయ్య పాల్గొన్నారు.



## మున్సిపల్ బడ్జెట్‌పై కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం

*మహబూబాబాద్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త*



మహబూ బాబాద్ మున్సిపల్ బడ్జెట్ సమావేశం మంగళవారం మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ కె.ప్రసన్నరాణి 2024-25కు సంబంధించిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. 2023-24 సవరించిన బడ్జెట్ 8037.05 లక్షలకు గాను అంచనా ఆదాయం 2024-25 సంవత్సరానికి 3424.63 లక్షలకు సవరించిన వ్యయం 2023-24సంవత్సరానికి 7697.54కాగా బడ్జెట్ అంచనా వ్యయం 2024-25సంవత్సరానికి 3141.28లక్షల బడ్జెట్‌ను మున్సిపల్ కమిషనర్ ప్రవేశపెట్టగా ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. కాగా ఈ సమావేశంలో అజయ్‌సారధిరెడ్డి మాట్లాడుతూ మిషన్ భగీరథ మంచినీటి సరఫరా పూర్తిస్థాయిలో జరుగడం లేదని, ఇంటర్నల్ రోడ్ల అభివృద్ధి చేయాలని, జంక్షన్‌ల సుందరీకరణ పూర్తి చేయాలని, గ్రీన్‌ల్యాండ్ స్థలాలను పరిరక్షించాలని కోరారు. కౌన్సిలర్ మార్నేని వెంకన్న మాట్లాడుతూ ప్రతి వార్డుకు కేటాయించిన రూ.5లక్షల పనులలో జాప్యం ఏర్పడుతుందని, హోల్డర్ ఇంటి నెంబర్లు వెంటనే కేటాయించాలని కోరారు. కౌన్సిలర్ ఎడ్ల వేణుమాధవ్ మాట్లాడుతూ మున్సిపల్‌కు రావాల్సిన స్టాంపు డ్యూటి రానందున ఆదాయం తగ్గుతుందని, హోల్డర్ ఇంటి నెంబర్లు వెంటనే కేటాయించాలన్నారు. ఈ సమావేశంలో వైస్‌చైర్మన్ ఎం.డి ఫరీద్, అన్నివార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలు

*జనగామ టౌన్, ఫిబ్రవరి13 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాలో మూడవవిడత ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు మూడవ రోజైన మంగళవారం కొనసాగుతున్నట్లు డీఐఈవో భైరి శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్భంగా జిల్లాలో నిర్వహించిన పలు పరీక్షా కేంద్రాలను ఆయన సందర్శించి పరీక్షా నిర్వహణ తీరును పరిశీలించారు. జిల్లాలో ఆదివారం నుంచి మూడవ విడత ఫిబ్రవరి 11నుంచి 15వ తేదీ వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ ప్రారంభం కాగా, విద్యార్థిని విద్యార్థులు ఉదయం 9గంటలనుంచి 12గంటలకు నిర్వహించే జనరల్ పరీక్షకు 230మంది విద్యార్థులు హాజరు కావాల్సిన ఉండగా 223మంది విద్యార్థులు హాజరు కాగా, 7గురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. అదేవిధంగా ఒకేషనల్‌కు పరీక్షలకు మొత్తం విద్యార్థులు 417మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 359మంది విద్యార్థులు హాజరుకాగా, 58మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల వరకు జరిగే పరీక్షలకు జనరల్ పరీక్షలకు హాజరు కావాల్సిన విద్యార్థులు 214మంది కాగా, 211మంది విద్యార్థులు హాజరు కాగా ముగ్గురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఒకేషనల్ పరీక్షకు 370మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 334మంది హాజరు కాగా, 36మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. ఈసందర్భంగా పరీక్షలు నిర్వహించిన కేంద్రాలను డీఐఈవో భైరి శ్రీనివాస్, డీఈసీ సభ్యులు కె.ఆంజనేయరాజు జనగామ పట్టణంలోని శ్రీనివాస ఒకేషనల్ జూనియర్ కాలేజీ, శ్రీ సాయివాణి ఒకేషనల్ జూనియర్ కాలేజీ, శ్రీగాయత్రి జూనియర్ కళాశాలలను వారు సందర్శించి పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించారు.

## ఆర్ట్స్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్‌గా భాస్కర్

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :*

హన్మకొండ సుబేదారిలోని కేయూ సైన్స్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్‌గా డాక్టర్ భాస్కర్ మంగళవారం అధికార బాధ్యతలు చేపట్టారు. మంగళవారం ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య భాస్కర్‌ను ఈసందర్భంగా అభినందించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ డాక్టర్ భాస్కర్ గతంలో ఆర్ట్స్ కళాశాల పీడీగా పనిచేశారని, కొంతకాలం యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేశారని, కళాశాల విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దడానికి భాస్కర్ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, కళాశాల పీఠాధిపతి డా.ఆదిరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# నది జిల్లాల హక్కుల కోసం ఉద్యమిస్తాం

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

కృష్ణానది జిల్లాలోని తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమిస్తామని బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన బహిరంగసభ నేప థ్యంలో హనుమకొండ బిఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాల యంలో మీడియాతో దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ కృష్ణాబేసిన్ ప్రాజెక్టులను కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ) కేంద్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ..కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక వైఖరిని ఖండిస్తున్నామని అన్నారు. నీల్లు, నిధులు, నియామకాల కోసమే నాటి తెలంగాణ ఉద్యమం జరిగిందని, నేడు మళ్లీ నీటి కోసం ఉద్యమిస్తామని, పోరాడుతామని అన్నారు. ప్రాజెక్టులు కట్టి తెలంగాణను సస్యశ్యామలం చేసింది కేసిఆర్ అని అన్నారు. చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం నీటి హక్కులను కేంద్రానికి వదిలిపెట్టడం తెలంగాణ ప్రజలకు అన్యాయం చేయడం అవుతుందని ఆరోపించారు. మెరుగైన పాలన అందించడం అంటే ప్రజలకు మంచి చేయాలి తప్ప అన్యాయం చేయకూడదని అన్నారు. మార్పు చేస్తామంటూ వచ్చిన కాంగ్రెస్ పేర్లు మార్చడం చిహ్నాలు మార్చడం తప్ప పాలనలో వివైవిధ్యం ఏం లేదని ఎద్దేవా చేశారు. కాకతీయ కళాతోరణం రాచరి కానికి కాదు సుపరిపాలనకు సూచిక అని అన్నారు. ఈ కార్యక్రమంలో కూడా మాజీ చైర్మన్లు మర్రి యాదవరెడ్డి, సుందర్‌రాజుయాదవ్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ తాళ్లపెల్లి జనార్ధన్‌గౌడ్, కోఆర్డినేటర్ పులిరజినీకాంత్, ఉమ్మడి వరంగల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు నయిముద్దిన్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు ముఖ్య నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మేడారంపై జాగ్రత్త అవసరం..!

**-జాతర పరిసరాల్లో పనులను పరిశీలన**

**-కాల్వపల్లిని సందర్శించి సమస్యలపై ఆరా**

**-ప్రముఖుల రాక ఉంది .. అప్రమత్తంగా ఉండాలి**

**-లక్షల్లో భక్తుల్లో రాక .. కొనసాగుతుందని తెలుసుకోవాలి**

**-జంపన్నవాగులో ప్రమాద హెచ్చరిక బోర్డులు పెట్టండి**

**-ర్రాష పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి డా.యం.శరత్‌కుమార్**

మేడారం, ప్రభాతవార్త :



మహాజాతర సమీపిస్తున్నందున జాతర పనులపై జాగ్రత్త అవసరం అని, అప్రమత్తంగా ఉండాలని అన్ని శాఖల అధికారులను పంచా యతీ రాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి డా.శరత్ ఆదేశించారు. మేడారంలో అన్ని శాఖల సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. జాతర పరి సరాల్లో పర్యటించి పూర్తి అయిన పనులను ఇంకా ఏమైనా ఆలస్యం అయినట్లు అయితే త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదే విధంగా మంత్రి సీతక్కతో పాటు ఆయన కాల్వపెల్లిని సందర్శించి రోడ్డును పరిశీలించి సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. అంతే కాకుండా 23న ప్రముఖుల రాక ఉందని, అందరూ ఆ రోజు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏర్పాట్లలో ఎలాంటి తేడా లేకుండా చూడాల న్నారు. అదేవిధంగా జాతర పరంగా ఐటిడిఏ ద్వారా చేపట్టిన పనులను ఆలస్యం చేయకుండా చూడాలని ఏపీవో వసంతరావును ఆదేశించారు. ట్రాన్స్ కో పరంగా కరెంటు లోటుపాట్లు లేకుండా మెరుగైన విద్యుత్‌ను అందిస్తున్నామని, ట్రాన్స్ కో డీఈ పులుసం నాగేశ్వరరావు, మంత్రి సీతక్కకు ముఖ్యకార్యదర్శి శరత్‌కుమార్ దృష్టికి తీసుకు వెళ్ళారు. లక్షల్లో బస్సులు ఉన్నందున అధి కారులు అప్రమత్తంగా ఉండి భక్తులకు ఇబ్బం దులు లేకుండా తెలుసుకోవాలన్నారు. ఆ విషయాన్ని గమనించి ప్రమాద హెచ్చరిక బోర్డులను పెట్టాలన్నారు.

## ప్రణాళికాబద్ధంగా కౌంటింగ్‌హాల్ ఏర్పాటు చేయండి

**- కలెక్టర్ పి.ప్రావీణ్య**

కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :



త్వరలో జరిగే లోకసభ ఎన్నికల దృష్ట్యా ప్రణాళికాబద్ధంగా కౌంటింగ్‌హాల్ ఏర్పాటు చేయాలని వరంగల్(ఎస్సీ) పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని వరంగల్ తూర్పు, పశ్చిమ, వర్ధన్నపేట, పరకాల, పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్, భూపాలపల్లి నియోజకవర్గాల అసెంబ్లీ సెగ్మెంట్‌లకు చెందిన కౌంటింగ్ ప్రక్రియ ఎనుమాముల మార్కెట్‌లో నిర్వహించనున్న దృష్ట్యా మంగళవారం కలెక్టర్ ప్రావీణ్య, హన్మకొండ కలెక్టర్ పట్నాయక్, అదనపు కలెక్టర్లు అశ్వినితానాజీ వాఖేడే, మహేందర్‌జి, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్లాలతో కలిసి వరంగల్ ఎనుమాముల మార్కెట్‌లో క్షేత్రస్థాయిలో పర్యటించి కౌంటింగ్ ప్రక్రియ ఏర్పాట్లు పటిష్టంగా జరగడానికి తగు సూచనలు చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రణాళికాబద్ధంగా కౌంటింగ్ నిర్వహణకు అనువైన ప్రదేశాలను గుర్తించాలని, బ్యాలెట్ బాక్స్‌ల భద్రత, సీసీకెమెరాల ఏర్పాటు, స్ట్రాంగ్‌రూంల ఎంపిక, ఓట్ల లెక్కింపు, అవసరమయ్యే గదులు, అబ్జర్వర్, మీడియా గదులు, వసతులు, బారికెడ్ల ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఇన్‌చార్జి డీఆర్వో వాసుచంద్ర, ఘన్‌పూర్ ఆర్డీవో రామ్మూర్తి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రసాదరావు, తహసీల్దార్లు వెంకటేశ్వర్లు, రవికుమార్, ఇక్బాల్, విజయ్‌కుమార్, శ్రీనివాస్, కలెక్టర్ పర్యవేక్షకులు రమేష్, నాయబ్ తహసీల్దార్లు హనీఫ్, రంజిత్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

**-ఈవీఎంల ఎఫ్ఎల్‌సీ పరిశీలించిన కలెక్టర్..:**



ఎనుమాముల మార్కెట్‌యార్డులో కొనసా గుతున్న ఈవీఎంల ఎఫ్ఎల్‌సీ పరిశీలనలో వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో ఈసీఐఎల్ ఇంజనీర్లతో కొనసాగుతున్న ఈవీఎంల ఎఫ్ఎల్‌సీ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు.

## ట్రేడ్ లైసెన్స్‌లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తే చర్యలు తప్పవు

**-నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాల విధింపు**

**- ఈనెల 15లోగా ట్రేడ్ చెల్లించాలి**

**-బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ రాధిక గుప్తా**

వరంగల్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :



బల్దియా పరిధిలోని వ్యాపార యజమాన్యాలు దుకాణదారులు తెలంగాణ రాష్ట్ర పురపాలికల చట్టం -2019, సెక్షన్ 158ప్రకారం వ్యాపారాలు కొనసాగించుటకు మహానగర పాలక సంస్థ వరంగల్ నుంచి విధిగా అనుమతిపత్రం/అనుమతి రెన్యువల్ (టేడ్‌లైసెన్స్) తప్పనిసరని, ఎవరైనా అనుమతి లేకుండా వ్యాపారం కొనసాగించినచో అట్టివారికి జూన్ నెలలోపు లైసెన్స్ ఫీజు మొత్తంలో 25శాతం, జూలై నుంచి 50శాతం ఫెనాల్టీతో వసూలు చేయ బడునని, ట్రేడ్‌లైసెన్న ఉన్న వారు ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి మొదటి వారంలో డిమాండ్ జనరేట్ అవు తుందని, మార్చి నెలా ఖరు వరకు అపరాధ రుసుము లేకుండా ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించాలని, ఏప్రిల్ 1నుంచి 25శాతం అపరాధ రుసుము విధించబడుతుందని, మే 1నుంచి 50శాతం అపరాధ రుసుము విధించబడుతుందని అన్నారు. ఫిబ్రవరి 15లోగా ట్రేడ్ ఫీ చెల్లించాలని లేకుంటే చట్టం -2019, సెక్షన్ 264ప్రకారం ఎవరైతే అనుమతి రెన్యువల్ లేకుండా వ్యాపారం చేస్తారో వారి దుకాణాన్ని మూసివేయు అధికారం జీడబ్ల్యుఎంసీకి కలదని, మీ వ్యాపార సంస్థ దుకాణం లైసెన్స్ తీసుకోవాలని లేనిచో దుకాణం సీజ్ చేయడబడుతుందని కమిషనర్ తెలిపారు.




## వేయి స్థంబాల గుడి మండపం పనులను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



హనుమ కొండలోని కాకతీయుల కాలం నాటి శ్రీరుద్రేశ్వరస్వామివారి వేయి స్థంబాల గుడి కళ్యాణ మండపం పనులు పూర్తయ్యాయి. కొన్ని స్థంబాలను కొత్తగా నిర్మించడం జరిగిందని ఫిబ్రవరి చివరి వారంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి మండపాన్ని భక్తులకు అంకితం చేస్తామన్నారు. తెలంగాణలో రామప్ప దేవాలయాన్ని రూ.60కోట్లతో పర్యాటకులకు వసతులు కల్పిస్తున్నామన్నారు. దేవాలయంలో ధ్వంసమైన ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా ద్వారా నిర్మితమవుతోంది. వరంగల్ పోర్టుకు నూతన లైటింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ట్రైబల్ సర్క్యూట్ పేరుతో పరిసర ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులతో గెస్ట్‌హౌస్‌లు బోట్లు ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అందించామన్నారు. ములుగులో సమ్మక్క-సారక్క గిరిజన యూనివర్సిటీ మంజూరు చేయడం జరిగిందని త్వరలోనే ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించాలన్నారు. తాత్కాలికంగా విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించి ఈ సంవత్సరం కోర్సులను ప్రారంభిస్తామన్నారు. సమ్మక్క -సారక్క జాతరలో ట్రైబల్‌కు సంబంధించి స్టాల్స్ ఏర్పాటు చేశామన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతర సమ్మక్క-సారక్క జాతర అన్నారు. కేంద్ర ప్రభుత్వం తరుపున భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు.

## ఉద్యోగ నియామకపత్రాలు అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**-జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :




ముఖ్యమంత్రి చేతుల మీదుగా బుధవారం ఎంపికైన పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను అందచే యనున్న నేపథ్యంలో హైద రాబాద్ పంపించేందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ చాంబర్‌లో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాఖాడేలతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కానిస్టేబుల్ ఉద్యోగాలకు సివిల్, ఏఆర్, ట్రాన్స్‌పోర్ట్, ఫైర్, ఎక్సైజ్, తెలంగాణ ప్రత్యేకపోలీస్ విభాగాలు, పోలీస్ కమిషనరేట్ పరిధిలో వరంగల్, హన్మకొండ, జనగామ జిల్లాలో ఎంపికైన 982మందిని ప్రత్యేక లైజనింగ్ ఆఫీసర్లతో 18ప్రత్యేక బస్సుల ద్వారా హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంకు తరలించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో రాంరెడ్డి, ఏసీపీ సురేంద్ర, కమాండెంట్ ఎస్పీ పి.శివప్రసాద్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు పురుషోత్తంరెడ్డి, అశోక్, పోలీస్ ఎక్సైజ్, రవాణా, అగ్నిమాపక శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన డీఆర్‌డీవో

కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :

ఎన్నికల బదిలీల్లో భాగంగా సిద్దిపేట జిల్లా ఎడిషనల్ డీఆర్‌డీఏగా పనిచేస్తూ బదిలీ అయిన జె.కౌసల్యాదేవి మంగళవారం డీఆర్డీవోగా బాధ్యతలు చేపట్టారు. డీఆర్‌డీఓగా పనిచేసిన సంపత్‌రావు జగిత్యాల జిల్లాకు బదిలికావడం జరిగింది. అనంతరం వరంగల్ డీఆర్‌డీవోగా బాధ్యతలు చేపట్టిన కౌసల్యాదేవి కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాఖడేలను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందచేశారు.

# జనగామ వార్త



# నేడు ప్రేమికుల రోజుకాదు.. వీరసైనికుల త్యాగదినంగా జరుపుకుందాం

**- హిందూ సంస్కృతి పరిరక్షణ అధ్యక్షుడు సోమిరెడ్డి**

*జనగామ టౌన్, ఫిబ్రవరి13 (ప్రభాతవార్త) :* ప్రేమికుల రోజు(వాలెంటైన్) అని ఈనెల 14న (బుధవారం) వేడుకలు జరగనివ్వమని, ఈరోజు వీరసైనికుల త్యాగదినంగా జరుపుకుందామని హిందూ సంస్కృతి పరిరక్షణ అధ్యక్షుడు సోమిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాలెంటైన్‌కి దేశానికి ఎలాంటి సంబంధం లేదని, ఫిబ్రవరి 14వ తేదీరోజు పుల్వామా ఘటనలో మరణించిన సీఆర్‌పీఎఫ్ వీరసైనికుల త్యాగ దినంగా జరుపుకుందామని ఆయన పిలుపునిచ్చారు. దేశంకోసం అమరులైన పుల్వామా ఘటన వీరుల త్యాగదినం జరుపాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ప్రేమికుల రోజు పేరిట హడావిడి చేస్తే అడ్డుకుంటామని ఈసందర్భంగా హెచ్చరించారు. దేశ సంస్కృతి



సాంప్రదాయాలను నాశనం చేసేందుకు కొన్ని శక్తులు బలంగా ముందుకు వస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రేమాను రాగాలకు ప్రతిరూపమే భారతదేశం అని, కానీ ప్రత్యేకంగా ఒకే ఒక్కరోజు ప్రేమరోజు అంటూ పిచ్చివేషాలు వస్తే వాటిని తిప్పికొట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

## అష్టదళ పాదపద్మారాధన సేవలో శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి

*చిల్పూర్, ఫిబ్రవరి13 (ప్రభాతవార్త) :*



చిల్పూర్ మండలంలోని శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి వారికి మంగళవారం పర్వదినం సందర్భంగా అష్టదళ పాదపద్మారాధన సేవ, బంగారు పుష్పాలతో ప్రత్యేకంగా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన పూజాసేవ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి బి.లక్ష్మీప్రసన్న, ఆలయ అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, ఆలయ సిబ్బంది రమేష్, రాజశేఖర్, వీరన్న, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి స్వాగతం పలికిన కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు

*రఘునాథపల్లి, ఫిబ్రవరి13 (ప్రభాతవార్త) :*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి ప్రత్యేక బస్సులో రోడ్డుమార్గం నుంచి మేడిగడ్డ బ్యారేజీ సందర్శనకు వెళ్లుతున్న సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర కోమల్ల టోల్‌ప్లాజా వద్ద కాంగ్రెస్‌పార్టీ శ్రేణులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె రమేష్, మేకల నరేందర్, గాదె మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు కోళ్లరవిగౌడ్, ఎస్సీసెల్ మండల ఇన్‌చార్జి జీడికంటి రాజ్‌కుమార్, తోటకూరి రమేష్, కొలిపాక మల్లేశ్, రంగురాజు, గుగులోతు కొంరెల్లి, ఎంపీటీసీలు పేర్నె ఉషరవి, అల్లిబిల్లి కృష్ణ, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## శరవేగంగా జరుగుతున్న జాతర పనులు

*చిల్పూర్, ఫిబ్రవరి13 (ప్రభాతవార్త) :* చిల్పూర్ మండలం లింగంపల్లి, శ్రీపతిపల్లి, కొండాపూర్‌లో ఈనెల 21నుంచి 24వరకు జరుగుతున్నటువంటి శ్రీసమ్మక్క సారలమ్మ మినీ మేడారం జాతర పనులను శరవేగంగా జరుపుతున్నారు. లింగంపల్లి చైర్మన్ కందకోలు బాలరాజు మాట్లాడుతూ అత్యంత వైభవంగా జరిగే పండగ అమ్మవారం పండుగ అని దాదాపు రెండులక్షల మంది వరకు భక్తులు రావడం జరుగుతుందన్నారు. భక్తులకు అన్ని రకాల రోడ్లు, వసతులు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఆలయ ఈవో వంశీ కమిటీ చైర్మన్ కందకోలు బాలరాజ్, వైస్‌చైర్మన్ రావులపల్లి వెంకన్న, కార్యదర్శి వినోద్, ప్రధాన కార్యదర్శి వాచ్చాయ్, కందుకూరి రాజ్, గోదుగు కర్ణాకర్, యాటెలి రాజ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌పార్టీ నూతన గ్రామ కమిటీల ఎన్నిక

*బచ్చన్నపేట, ఫిబ్రవరి13 (ప్రభాతవార్త) :*



కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండలంలోని కేశిరెడ్డిపల్లి, కొడ్వటూరు, బోనకొల్లూరు, బసిరెడ్డిపల్లి కాంగ్రెస్ గ్రామశాఖ కమిటీలను మంగళవారం ఎన్నుకున్నారు. కేసిరెడ్డిపల్లి గ్రామశాఖ అధ్యక్షునిగా బాల్నె రమేష్, ఉపాధ్యక్షునిగా దామెర బాలనర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా ఉమ్మడి దర్శన్‌రెడ్డి, యూత్ అధ్యక్షునిగా ఎండి.రహీంఖాన్ ఎన్నికయ్యారు. కొడ్వటూరు గ్రామశాఖ అధ్యక్షునిగా మల్లం శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా ఇమ్మడి రమేష్‌రెడ్డి పాకాల చిరంజీవి, యూత్ అధ్యక్షునిగా మినలాపురం బాలసిద్దులు, ఉపాధ్యక్షులుగా ఎండి.ఇర్ఫాన్ ఎన్నికయ్యారు. అలాగే బోనకొల్లూరు గ్రామశాఖ అధ్యక్షునిగా బోదాసు స్వామి, ఉపాధ్యక్షులుగా చేర్యాల నరసింహులు, ప్రధాన కార్యదర్శిగా బోదాసు శేఖర్, యూత్ అధ్యక్షునిగా దయ్యాల నరేష్, బసిరెడ్డిపల్లి గ్రామశాఖ అధ్యక్షునిగా బాలగోని కనకయ్యగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు అల్వాల ఎల్లయ్య, నూకల బాల్‌రెడ్డి, జంగిటి విద్యానాథ్, ఈదులకంటి వెంకట్‌రెడ్డి, బొమ్మెర్ల వేణు వందన, బందారం క్రాంతికుమార్, బండకింది హరిబాబు, గాలికృష్ణ, ఆరగొండ పరుశరాములు, మండల ముఖ్యనాయకులు గంగం బుచ్చిరెడ్డి, దండుల లక్ష్మయ్య, కర్ణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ సభకు తరలిన బీఆర్‌ఎస్ శ్రేణులు

*రఘునాథపల్లి, ఫిబ్రవరి13 (ప్రభాతవార్త) :*



క్రిష్ణబేసిన్ ప్రాజెక్టులకు క్రిష్ణ రివర్ మేనేజ్మెంట్ బోర్డు కేంద్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక వైఖరిని ఖండిస్తూ కేంద్రం నుంచి తెలంగాణ సాగునీటి హక్కులను కాపాడుకునేందుకు నల్గొండలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు మండలం నుంచి బీఆర్‌ఎస్ శ్రేణులు అధికసంఖ్యలో తరలివెళ్లారు. ఈసందర్భంగా సభకు తరలివెళ్లే వాహనాలను మాజీ జడ్పీటీసీ మారజోడు రాంబాబు జెండా ఊపి తరలించారు. తరలివెళ్లిన వారిలో జడ్పీటీసీ సభ్యులు అజయ్, మాజీ ఎంపీపీ మల్కపురం లక్ష్మయ్య, నాయకులు మాజీ ఎంపీపీ ఎర్రోళ్లకుమార్‌గౌడ్, నాయకులు చెంచు రమేష్, నామాల బుచ్చయ్య, వడ్లకొండ శివప్రసాద్, మోదు తిరుపతి, నీల ఆగయ్య, రేనుకుమార్, ఉమ్మగోని ఉప్పలయ్య, శంకరి శ్రీనివాస్, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## అడవిపందులను రక్షించిన అధికారులు

*రఘునాథపల్లి, ఫిబ్రవరి13 (ప్రభాతవార్త) :*



ప్రమాద వశాత్తు బావిలోపడిన అడవిపందులను అటవీశాఖ అధికారులు రక్షించి అడవిలో వదిలిన సంఘటన మండలంలోని మేకలగట్టు గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎఫ్‌ఆర్‌వో కొండల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికిచెందిన వేల్పుల లక్ష్మీకి సంబంధించిన వ్యవసాయ బావిలో ఏడు అడవిపందులు ప్రమాదవశాత్తు పడ్డాయి. స్థానికులు గమనించి అటవిశాఖ అధికారులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలం వద్దకు చేరుకొని అడవిపందులను స్థానికుల సహాయంతో బయటకు తీసి గాయపడిన వాటిని రఘునాథపల్లి పశువైద్యశాలలో చికిత్స చేయించి అడవిలో వదిలేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వన్యప్రాణులను రక్షించే బాధ్యత మనందరిదని, ఎవరూ అడవిపందులు, ఇతర జంతువులకు హాని కల్గించడం, చంపడం నేరమని దీనిపై మండల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది ఇజాజ్ హిమద్, రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం చేసిన తండ్రి కొడుకుల రిమాండ్

**సీఐ మహేందర్‌రెడ్డి**

*పాలకుర్తి, ఫిబ్రవరి13 (ప్రభాతవార్త) :*



హత్యాయత్నం చేసిన తండ్రి కొడుకులను రిమాండ్ చేసినట్లు సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పాలకుర్తి ఎస్ఐ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఐ మహేందర్‌రెడ్డి వివరాలను వెల్లడించారు. వారు తెలిపిన వివరాల మేరకు...పాలకుర్తి మండలం లక్ష్మీనారాయణపురం గ్రామంలో గుట్టి భిక్షపతిపై అదే గ్రామానికి చెందిన మజ్జిగ యాదగిరి, అతని కొడుకు మజ్జిగ వీరస్వామి ఇద్దరు భూతగాదా విషయంలో గొడ్డలితో భిక్షపతిని చంపే ప్రయత్నం చేయగా అతని మెడ, కాలుపై గాయాలు అయ్యాయి. ఈమేరకు జోగు సాయికుమార్ పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిపై కేసునమోదు చేసినట్లు తెలిపారు. భిక్షపతిని చంపడానికి ప్రయత్నించిన తండ్రి కొడుకులు ఇద్దరిని మంగళవారం రిమాండ్ చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా సీఐ మహేందర్ మాట్లాడుతూ చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే వారిని జైలుకు పంపించడంతోపాటు రౌడీషీట్ ఓపెన్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. నిందితులను అరెస్టు చేయడంలో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ ఎం.సాయిప్రసన్నకుమార్, కానిస్టేబుళ్లు రాజేందర్, నరేష్‌లను సీఐ అభినందించారు.

## చుక్కా రామయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్‌ప్లాంట్ బహుకరణ

*పాలకుర్తి, ఫిబ్రవరి13 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో చుక్కారామయ్య ఫౌండేషన్ సహకారంతో మినీ వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఫౌండేషన్ అధ్యక్షుడు మాచర్ల పుల్లయ్య, సభ్యులు ఎ.మహేందర్, బి.దేవేందర్, ఎం.సతీష్, ప్రేమ్‌కుమార్, సిహెచ్.కుమార్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నాగవల్లి, వార్డెన్ అలేఖ్య పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేకి కాంగ్రెస్ ప్రభుత్వం: మాజీ ఎమ్మెల్యే పెద్ది

**-వరికి బోనస్ పేరుతో రైతులకు కాంగ్రెస్ మోసం**

**-వరిధాన్యానికి 500 బోనస్ ఇస్తామంటూ నేడు మాటమార్చిన కాంగ్రెస్**

**-రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ**



*నర్సంపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

వరి ధాన్యానికి మద్దతు దరకంటే 500 బోనస్ ఇచ్చి తీసుకుంటామని మిగతా పంటలకు కూడా బోనస్‌లు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి మాటమార్చుతున్నారని కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలను ఖండిస్తున్నామని ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వమని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ధరలు పడిపోయినప్పుడు మాత్రం బోనస్ ఇస్తాం అంటూ మీడియా సాక్షిగా మాట్లాడిన కాంగ్రెస్ ధరణి మెంబర్ కాంగ్రెస్ నాయకుడు కోదండరాం రెడ్డి. మద్దతు ధర పడిపోతే ప్రభుత్వాలే రైతులకు (మార్కెట్ ఇంటర్వేన్షన్ స్కీమ్) ద్వారా ప్రభుత్వాలే మద్దతు దరకు కొనుగోలు చేయాలని చట్టమే ఉందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అలాగే కొనుగోలు చేసింది. వీళ్ల కొత్తగా కలిపి ఇచ్చేదేముంది? కాంగ్రెస్ మ్యానిఫెస్టోలోని పేజీ-8లో స్పష్టంగా మద్దతు దరతో పాటు, ఏఏ పంటకు ఎంత బోనస్ చెల్లిస్తారో స్పష్టంగా ఉంది. అది చూసే రైతులు నీకు ఓట్లు వేసారు. క్వింటాకు 500 రూపాయలు బోనస్ రైతులకు ఇస్తామనే విషయాన్ని పొందుపరిచి నేడు మాటమార్చడం రైతులను అవమానించటమే అవుతుందన్నారు. కాంగ్రెస్ గ్యారంటీల పేరుతో రైతులను మోసం చేసింది. ఇప్పటికే రైతు భరోసా 15వేలు వేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక పాత పద్దతిలోనే అదికూడా అసంపూర్ణంగా రైతుబంధు వస్తుంది. ఇప్పటికే రైతులు రైతుబంధు కోసం ఎదురుచూస్తున్నారన్నారు. ఈ ప్రకటనలో మరోహామిని కాంగ్రెస్ ఎగ్గొట్టిందన్నారు. కేసిఆర్ పాలనలో మద్దతుదరతో ప్రభుత్వమే రైతు కల్లాల వద్దకు వచ్చి ద్వారా కొనుగోలు చేసింది. రైతన్నలకు ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి తలెత్తలేదన్నారు. కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్లు, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, రేవంత్‌రెడ్డిలో తమ మ్యానిఫెస్టోలో, ప్రచారంలో బోనస్ హామి గుప్పించి నేడు మాటమార్చడం హేయమైన చర్య అన్నారు. మోసపూరిత కాంగ్రెస్ పార్టీకి రైతులు బుద్ది చెప్పాలి. బిఆర్ఎస్ ప్రభుత్వం, కేసిఆర్‌పై అసత్యాలతోనే కాంగ్రెస్ కాలం వెల్లదీస్తుంది. హామీలు అమలు చేయకుండా ప్రజలను రైతులను మభ్యపెడుతుందన్నిరు. హామీలు అమలు చేయకుండా తప్పించుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతులు నిలదీయాలి. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ది చెప్పాలన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను పంచాయతీ ఉద్యోగ కార్మికులు జయప్రదం చేయాలి

*నెక్కొండ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

16న జరిగే దేశవ్యాప్త సమ్మెను పంచాయతీఉద్యోగ కార్మికులు జయప్రదం చేయాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు భూక్య నరేష్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నరేంద్రమోడి ప్రభుత్వం 48 చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేసిందని కనీస వేతన చట్టాలు పిఎఫ్, ఈయస్ఐ సౌకర్యం కాని పని గంటలు గాని లేకుండా కార్మికుల సంఘం పెట్టుకునే హక్కు మాట్లాడే హక్కు లను నిర్వీర్యం చేస్తూ తీసుకున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త సమ్మెలో కార్మిక వర్గంతో పాటు గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు కూడా పాల్గొంటారని కనీస వేతనాలు 26వేలు అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, పంచాయతీ ఉద్యోగులకు 51వ జీవో సవరణ చేయాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని విధి నిర్వహణలో మరణించిన కార్మికునికి పదిలక్షల రూపాయలు ప్రభుత్వమే ఇవ్వాలని మరణించిన కార్మికుల దహన సంస్కారాలకు 20వేలు చెల్లించాలని వారంతపు పండుగ సెలవులు ఇవ్వాలని కోరుతూ ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పంచాయతీ కార్మికవర్గం అందరూ పాల్గొనాలని తెలిపారు.

## మద్దిమేడారం జాతర హుండీల ఏర్పాటు

*నల్లబెల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నాగరాజుపల్లి గ్రామపంచాయతీ శివారు మద్దిమేడారం సమ్మక్క సారక్క జాతర ప్రాంగణంలో దేవాదాయ శాఖ అధికారులు రాబోయే మేడారం జాతర కోసం మంగళవారం హుండీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దేవాదయ శాఖ ఇన్స్పెక్టర్ నందరం కవిత మాట్లాడుతూ జాతర ప్రారంభం కంటే ముందు జాతర ప్రాంగణంలో దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశానుసారం హుండీలను ఏర్పాటు చేసి వాటికి సీల్ వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆథారిటీ బి.బిక్షమాచారి, రెవిన్యూ ఇన్స్పెక్టర్, రాజేంద్రప్రసాద్, పోలీస్ సిబ్బంది, ఇతర పూజారులు, దురిశెట్టి సమ్మయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# మతనోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్**

*నర్సంపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

బిజెపి అవలంభిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ అన్నారు. సిపిఎం నర్సంపేట నియోజకవర్గం ముఖ్య నాయకులు స్టడీ సర్కిల్ సమావేశం జిల్లా కార్యదర్శి సభ్యులు ఈసంపెల్లి బాబు అధ్యక్షతన నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైనా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి 9 సంవత్సరాలు గడుస్తున్నప్పటికి ప్రజా సమస్యలను విస్మరిస్తూ ఈ దేశంలో ప్రజలు నిర్మించుకున్నటువంటి ప్రభుత్వరంగ సంస్థలైన ఎల్ఐసి, బ్యాంకింగ్ బిఎస్ఎన్ఎల్, విమానయాన, రైల్వే, బొగ్గు ఉత్పత్తి చేసే సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అప్పనంగా అప్పజెప్పడం కోసం ప్రైవేటు కరణ




చేయడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూనుకుందని అందులో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తంగా కారుచౌకగా ఆధాని కంపెనీకి అప్పజెప్పోందని అలాగే దేశంలో మతాన్ని కేంద్రం చేసుకొని మత విద్వేషాలను రగిలిస్తూ తన పరిపాలన కొనసాగించుకోవడం కోసం మతకలహాలను సృష్టిస్తుందని అందులో భాగంగానే ఈ మధ్యకాలంలో మణిపూర్‌లో మనం చూశామని రాబోయే రోజుల్లో బిజెపి అధికారంలోకి వస్తే దేశంలోని అన్ని రాష్ట్రాల్లో మత కలహాలు జరిగే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువస్తూ రైతులను నష్టం చేసే విధంగా ప్రయత్నం చేస్తుందని కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందని దేశంలోని రైతాంగం ముక్తకంఠంతో వ్యతిరేకించారని సుమారుగా సంవత్సరం పాటు జరిగిన ఈ పోరాటంలో 700 మంది అమాయక రైతులు బలిగొన్న చరిత్ర బిజెపికే ఉందన్నారు. ఎంతటి నీచానికైనా ఒడిగొట్టే బిజెపిని రాబోయే ఎన్నికల్లో ఓడించి బుద్ధిచెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు నమండ్ల స్వామి, సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, పట్టణ నాయకులు బుర్రి అంజనేయులు, అక్కపెల్లి సుధాకర్, పెండ్యాల సారయ్య, మొగులోజు శారద, కందికొండ రాజు, జగన్నాథం కార్తిక్, కలకోట అనిల్, వజ్జంతి విజయ, ఎండి. ఫరిదా, బిట్ర స్వప్న, లక్ష్మి, సింగారపు బాబు, నర్సింహరాములు తదితరులు పాల్గొన్నారు.

**నర్సంపేట వార్త**

## నూతన సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన పట్టణ అధ్యక్షుడు

*నర్సంపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*



నర్సంపేట నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన రమణమూర్తిని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఆయనతో పాటు నర్సంపేట మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్‌నాయక్, కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్‌రెడ్డి, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు దూడెలా సాంబయ్య, మాజీ వార్డు నెంబర్ మేరుగు సాంబయ్య, పేరం బాబురావు, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మహమ్మద్ మసూద్, అధికార ప్రతినిధి గుంటి వీరప్రకాష్, నర్సంపేట పట్టణ కార్యదర్శులు మోటం రవికుమార్, నాంపెల్లి వెంకట్‌గౌడ్, నర్సంపేట పట్టణ ప్రచార కార్యదర్శి జన్ను మురళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐదవ డివిజన్ అధ్యక్షులు పున్నం నరసింహారెడ్డి, 8వ డివిజన్ అధ్యక్షులు గిరగాని రమేష్, 13వ డివిజన్ ఇంచార్జ్ శ్రీరామోజు మురళి, 14వ డివిజన్ అధ్యక్షులు డిష్‌బాబా, 20వ డివిజన్ అధ్యక్షులు రామగోని శ్రీనివాస్, 23వ డివిజన్ అధ్యక్షులు పెద్దపల్లి శ్రీను, మహమ్మద్ అయూబ్‌ఖాన్, కొప్పు అశోక్, దేశిసాయి పటేల్ పాల్గొన్నారు.

## గ్రామీణ బందును జయప్రదం చేయండి

*నర్సంపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె గ్రామీణ ఇబ్బందులు జయప్రదం చేయాలని ఏఐఎఫ్‌టియు(న్యూ) రాష్ట్ర అధ్యక్షుడు మోదం మల్లేషం, బీఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అనంతగిరి రవిలు అన్నారు. మంగళవారం ఆల్ ట్రేడ్ యూనియన్ సమావేశం ఏఐటియుసి జిల్లా కార్యదర్శి గుంపెల్లి మునీశ్వర్ అధ్యక్షతన సిపిఎం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడే విధంగా సవరణలు చేసి నాలుగు కోడులుగా మార్చారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా అమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మె జయప్రదానికి రేపు అన్ని యజమాన్యాలను సమ్మె నోటీసులు ఇవ్వాలని 15వ తేదిన బైక్ ర్యాలీ నిర్వహించాలని ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బిఆర్‌టియు అనుబంధం కొల్లూరు లక్ష్మీనారాయణ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు హనుమకొండ శ్రీధర్, కందికొండ రాజు, భవన నిర్మాణ సంఘం అధ్యక్షుడు రుద్రారపు పైదయ్య, ఏఐఎఫ్‌టీయు జిల్లా కార్యదర్శి ఎల్లన్న, ఏఐటియుసి అమలీ నాయకులు నాగులు తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ఢిల్లీ రైతాంగ ఉద్యమంపై నిర్భందం హేయమైన చర్య

**-ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

నర్సంపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

చారిత్రాత్మక ఢిల్లీ రైతాంగ ఉద్యమానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని చలో ఢిల్లీకి తరలిన వేలాది మంది రైతులకు ముళ్ళకంచెలతో అడ్డుకొని నానా భీభత్సం సృష్టించి నియంతృత్వంగా వ్యవహరిస్తున్న మోడి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని ఏఐకెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ హెచ్చరించారు. ఈ రోజు నర్సంపేట ముఖ్య కార్యకర్తల సమావేశం కేశెట్టి



సదానందం అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్‌లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడి ప్రభుత్వం భారత వ్యవసాయ రంగాన్ని దివాలా తీయించి విదేశీ పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి మూడు నల్ల చట్టాలను రూపొందించిందని ఈ క్రమంలో వన్‌నేషన్ వన్ మార్కెట్ అంటూ ప్రభుత్వ మార్కెట్లకు పోటీగా ప్రైవేటు మార్కెట్లకు అనుమతించి రైతుల పంటలను దోచుకోవడానికి అలాగే సన్నచిన్నకారు రైతులకు భూమి లేకుండా చేసి కూలీలుగా మార్చేందుకు కార్పొరేట్ శక్తులకు కట్టు బానిసలను చేసేందుకు కుట్రలు పన్నుతుందన్నారు. సీనియర్ నాయకులు నాగెల్లి కొమురయ్య, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, రైతు సంఘం నాయకులు శివకుమార్, రాజన్న ప్రభుయాదగిరి, సురేష్, సదానందం, రమేష్‌కోటి తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ పాలకవర్గం రద్దు

**-మార్కెట్ కార్యదర్శి కనక శేఖర్**

చిట్యాల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీని ప్రభుత్వం రద్దు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు మార్కెట్ కార్యదర్శి కనక శేఖర్ తెలిపారు. చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఫర్సన్ ఇంచార్జ్‌గా వరంగల్ జిల్లా మార్కెటింగ్ అధికారి పాలకుర్తి ప్రసాదరావుకు ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించినట్లు ఆయన తెలిపారు. రద్దు పరిచిన ఉత్తర్వులను తెలంగాణ ప్రభుత్వం అగ్రికల్చర్ అండ్ కో-ఆపరేటీవ్ ప్రిన్సిపల్ రఘునందన్ రావు ఉత్తర్వులను జారీ చేసినట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి తెలిపారు.

## విద్యార్థిని మృతికి కారకులను శిక్షించాలి

**-బిఎస్పీ మండల అధ్యక్షుడు రాజ్ కుమార్**

మల్హర్‌రావు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



పూర్వ పేట మండల ంలోని ఇమాంపేట సాంఘీక సంక్షేమ గురుకుల కళశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువు తున్న విద్యార్థిని వైష్ణవి ఉరి వేసుకొని మృతి చెందిన ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలని బిఎస్పీ మల్హర్‌రావు మండల అధ్యక్షుడు గుగ్గిళ్ల రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ..హాస్టల్ వార్డెన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని దోషులు ఎంతటివారైనా విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని కోరారు. శనివారం రాత్రి జరిగిన ఫెయిర్‌వెల్ పార్టీలో పాల్గొన్న విద్యార్థిని తెల్లవారే సరికి ఆత్మహత్య చేసుకోవడం ఏంటని ప్రశ్నించారు. విద్యార్థిని మృతిపై పలు అనుమానాలు ఉన్నట్లు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారని, వెంటనే ప్రభుత్వం న్యాయ విచారణ చేపట్టాలని కోరారు. ఇటీవల కాలంలో సంక్షేమ హాస్టళ్లలో ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని స్థానికంగా హాస్టల్ వార్డెన్‌లు ఉండకపోవడం, నిర్వహణ లోపం వల్ల ఈఘటనలు జరుగుతున్నట్లు ఆరోపించారు.

## గార్ల నూతన ఎంపిడిఓగా మంగమ్మ నియామకం

గార్ల, ఫిబ్రవరి13 ప్రభాతవార్త:



జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గార్లమండల నూతన ఎంపిడిఓగా ఎం. మంగమ్మ నియామకం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల ఎంపిడిఓగా విధులు నిర్వర్తిస్తు ఎన్నికల బదిలీలో భాగంగా గార్ల మండల బదిలీ నియామకంతో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓగా మంగమ్మ పదవీబాధ్యతలు చేపట్టనున్నారు.

## అంగన్వాడీలో వైద్య సేవలు

భీమదేవరపల్లి ప్రభాతవార్త:

అంగన్వాడీ కేంద్రంలో వైద్య సేవలు నిర్వహించారు. మంగళవారం మల్లారం అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలకు పోషకాల లోపం వలన కలిగే వ్యాధులు ఆరోగ్య సంబంధిత వ్యాధుల గురించి పోషక విలువలు కలిగిన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్యం గురించి అంగన్వాడీ కేంద్ర పిల్లల తల్లులకు మల్లారం ఉపకేంద్ర డాక్టర్ నివేదిత వివరించి, అనంతరం అంగన్వాడీ పిల్లలకు సూక్ష్మ పోషకాలు అయిన ఏ విటమిన్ అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి, ఏఎన్ఎం గీత, ఆశా కార్యకర్తలు, పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మహానుభావులను ఆదర్శంగా తీసుకోవాలి

నల్లబెల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



విద్యార్థులు గొప్ప గొప్ప మహానుభావులను ఆదర్శంగా తీసుకొని సమాజంలో సుస్థిర స్థానం కల్పించుకోవాలని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య పేర్కొన్నారు. మండలంలోని రంగాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యను అభ్యసించే బాలబాలికలకు ఉచితంగా ప్యాడ్స్ పెన్నులను బట్టు సాంబయ్య బహూకరించారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సాంబయ్య మాట్లాడుతూ విద్యవేర్లు ఎంత చేదుగా ఉంటాయో ఆ ఫలాలు అంత మధురంగా ఉంటాయని ప్రతి విద్యార్థి ఇది గ్రహించి కష్టపడి ఇష్టంగా చదువుకోలని ఆయన సూచించారు. ప్రతి విద్యార్థి ఏదో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దానిని సాధించేందుకు కృషి చేయడంతో పాటు సమాజంలో సుస్థిర స్థానాన్ని కల్పించుకోవాలని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులకు విద్య చెప్పిన గురువులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన కోరారు. తద్వారా ఉన్నత విలువలతో కూడిన సమాజం ఉద్భవిస్తుందన్నారు. అనంతరం విద్యార్థులకు ప్యాడ్లను పెన్నులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్, ఉపాధ్యాయులు దామోదర్ శ్రీనివాస్, మహేందర్‌రెడ్డి, మైపాల్, శోభన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## కుష్టు రహిత సమాజం నిర్మించుకోవాలి

గార్ల, ఫిబ్రవరి13 ప్రభాతవార్త:

వైద్యుల సలహ, సూచనల మేరకు మందులు వాడి కుష్టురహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డిప్యూటీ పారామెడికల్ అధికారి ఎల్లయ్య కోరారు. కుష్టువ్యాధి పక్షోత్స వాల సందర్భంగా మంగళవారం స్థానిక జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కుష్టువ్యాధి నియంత్రణ అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు మానవ శరీరంలో పాలిపోయిన ఎరుపురంగు మచ్చ, స్పర్శకోలిపోవడం మొదటి లక్షణంగా, నరాల బలహీనత ఉండటం గమనిస్తే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యుని సలహా తీసుకోవాలని మచ్చలకు ఉచితంగా మందులు ఇస్తారని అన్నారు. మచ్చల రోగము సామాన్యమైనది గానే గ్రహించాలని, దురద, నొప్పి లేదని మచ్చయే కదా అని అశ్రద్ద చేస్తే స్పర్శలేని మచ్చకాస్త ప్రమాదకరంగా మారి నరాల బలహీనతతో అంగవైకల్యం ఏర్పడే ప్రమాదమున్నదని తెలిపారు. శరీరంపై ఎటువంటి మచ్చలయైనా వైద్యుడిని సంప్రదించి సలహా, సూచనలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సిహెచ్ఓ హెల్త్ అసిస్టెంట్, ఆశాలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులున్నారు.



## మాగ్రామానికి బస్సు సౌకర్యం కల్పించండి

నల్లబెల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



మా కొండాపూర్ గ్రామానికి ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ గ్రామస్తులు విద్యార్థులు నర్సంపేట ఆర్టీసి డిపో మేనేజర్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ నల్లబెల్లి మండలం మా కొండాపూర్ గ్రామానికి గత నాలుగు సంవత్సరాల నుండి ఆర్టీసి బస్సు సౌకర్యం లేక కాలేజీకి వెళ్లే విద్యార్థులతో పాటు గ్రామస్తులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని వారు వాపోయారు. ఇటీవల సంబంధిత ఆర్టీసి అధికారులకు తమ సమస్యను విన్నవించుకోవడంతో స్పందించిన అధికారులు మీ గ్రామంలో విద్యుత్ వైర్లు కిందకి వేలాడుతుండడంతో ప్రమాదాలు జరిగే సంఘటనలు కొనసాగే ప్రమాదం ఉందని పేర్కొనడంతో. గ్రామస్తులము ఏకమై విద్యుత్‌శాఖ అధికారుల సహాయంతో కిందకి వేలాడుతున్న విద్యుత్ తీగలను ఎత్తుకు అమర్చినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. ఆసరవెల్లి వరకు వచ్చే ఆర్టీసి బస్సులు మా కొండాపూర్ గ్రామం వరకు కొనసాగించాలని నర్సంపేట ఆర్టీసి డీఎం కోరినట్లు వారు పేర్కొన్నారు. సమస్యలపై స్పందించిన ఆర్టీసి అధికారులు త్వరలోనే కొండాపూర్ గ్రామానికి ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ గ్రామస్తులు, విద్యార్థులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్త కార్మిక సమ్మెను విజయవంతం చేయాలి

**-పోస్టర్ ఆవిష్కరించిన సిఐటియు నాయకుడు పుల్ల అశోక్**

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



ఎల్కతుర్తి మండలంలో ఫిబ్రవరి 16న జరగబోయే దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ విజయవంతం చేయాలని కార్మికుల ఆధ్వర్యంలో వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పుల్ల అశోక్, కార్మికులు సిపిఎం ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు హాజరై మాట్లాడుతూ.. ఇల్లు లేని పేదలకు ఇల్లు కట్టించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు అంబాల స్వరూప, లోకిని స్వరూప, మమత, సరోజన, అరుణ, సుకన్య, రమేష్, శ్రీను, రాధా, రమ, సుబ్రహ్మణ్యం, కార్తిక షణ్ముకం, రజిత, సౌజన్య, లక్ష్మి, లత తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

# ఉచిత విద్యుత్ పథకం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త*

రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటిలలో భాగంగా ఉచిత విద్యుత్ పథకానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని కాంగ్రెస్పార్టీ జిల్లా నాయకులు, జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్రామరాజు అన్నారు. సోమవారం రాత్రి విద్యుత్ అధికారులు ఇంటింటి సర్వే చేస్తున్న నేపథ్యంలో స్థానిక బిసి కాలనీలో మహిళలు శంతన్రామరాజు, మేనకల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం మాట ఇచ్చినట్టుగానే ఉచిత విద్యుత్ పథకం అమలుకు ప్రణాళికలు రూపొందించడం హర్షణీయం అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 80వేల కోట్ల అప్పులు చేసి విద్యుత్ సంస్థలను దివాళా అంచున నిలిపి ప్రజలపై అధికభారం మోపిందన్నారు. రాష్ట్రంలో



మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్తో ఇందిరమ్మ రాజ్యానికి పునాది పడిందని అన్నారు. రాబోయే ఎమ్మెల్సీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ ఆధ్వర్యంలో ప్రజలందరి సహకారంతో మానుకోట సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు వంగాల సోమనర్సయ్యాచారి, వాంకుడోతు సురేష్, శ్రీపాల్రెడ్డి, ఖలీల్, శ్యామల్రావు, అజారుద్దీన్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ టౌన్ సిఐగా పెండ్యాల దేవేందర్

*మహబూబాబాద్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త*



మహబూబాబాద్ టౌన్ సిఐగా పెండ్యాల దేవేందర్ సోమవారం రాత్రి బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు మంగళవారం జిల్లా ఎస్పి సంగ్రామ్సింగ్జి పాటిల్ను మర్యాదపూర్వకంగా కలసి మొక్కను అందజేశారు. అనంతరం టౌన్ పోలీస్స్టేషన్లో ఆయన మాట్లాడుతూ 2012లో ఎస్సైగా విధుల్లో చేరినట్లు తెలిపారు. గతంలో డోర్నకల్ జిఆర్పిగా, నెల్లికుదురు ఎస్సైగా, వరంగల్ మెట్టెవాడ, మిల్స్కాలనీ, సంగెం తదితర పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహించానన్నారు. మెట్టెవాడలో విధులు నిర్వహిస్తున్న సమయంలో 2023 జూలై నెలలో సిఐగా పదోన్నతితో వరంగల్లో టాస్క్ఫోర్లో విధులు నిర్వహించాన న్నారు. ప్రస్తుతం బదిలీపై మహబూబాబాద్ టౌన్ సిఐగా రావడం జరిగిందని తెలిపారు. మానుకోటలో అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతామన్నారు. నేరరహిత పట్టణంగా తీర్చిదిద్దడంలో తనవంతు కృషిచేస్తానన్నారు. ప్రజలందరు పోలీస్లకు సహకరించాలన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా నేరుగా పోలీస్స్టేషన్కు వచ్చి పిర్యాదు చేయాలని వెంటనే సమస్య పరిష్కారానికి కృషిచేస్తామన్నారు.

# దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్ను జయప్రదం చేయాలి

*కురవి,ఫిబ్రవరి13,ప్రభాతవార్త*



కేంద్ర బిజెపి కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ భారత్ బంద్లో అన్నివర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆకుల రాజు పిలుపునిచ్చారు. మంగళవారం సంబందిత వాల్పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని, కనీస వేతనాలు ఇవ్వడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి రాగానే ఇచ్చిన హామిలన్ని తుంగలో తొక్కారని విమర్శించారు. ఈ నెల 16న జరిగే సమ్మెలో యావత్ ప్రజలు పాల్గొనాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి కోటయ్య, నాయకులు నల్లపు సుధాకర్, మల్లయ్య, కిషన్, వెంకన్న, కృష్ణ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

*మహబూబాబాద్ రూరల్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త*



మండలంలోని కంబాలపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఛాత్రోపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఎం.సాయిదీప్తి, ఎంఈవోగా సిద్దు, ఉపాధ్యాయులుగా సాన్విత, తేజశ్రీ, సృజన, అభిరామ్, అఖిలేష్యాదవ్, శివసిద్దార్థ, రవళి, త్రివేణి, మధుప్రియలు వ్యవహరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.లక్ష్మి, ఉపాధ్యాయ బృందం యస్.అంజయ్య, జి.శ్రీనివాస్, పి.రవికుమార్, వి.లక్ష్మి, రాధిక, ఆఫీస్ సబార్డినేట్ కవిత తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ రూరల్ సిఐగా పి.శరవయ్య

*మహబూబాబాద్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త*

మహబూబాబాద్ రూరల్ సిఐగా పి.శరవయ్య బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పి సంగ్రామ్సింగ్జిపాటిల్ను మర్యాదపూర్వకంగా కలసి పూలమొక్కను అందజేశారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకై తనవంతు కృషిచేస్తానన్నారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

*మరిపెడ,ఫిబ్రవరి13,ప్రభాతవార్త*



ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ రషీద్ కార్మిక సంఘ నాయకులకు పిలుపునిచ్చారు. మంగళవారం మున్సిపాలిటి కేంద్రంలోని ఎం.ఎల్.ఎస్ పాయింట్ వద్ద సార్వత్రిక సమ్మె వాల్పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మికసంఘాల నాయకులు, హమాలీలు, దాడ్వాయి, భవన నిర్మాణ కార్మికులు, రైతుకూలీలు, వ్యవసాయ, మున్సిపల్, ఔట్సోర్సింగ్, ఆశావర్కర్లు, అంగన్వాడి టీచర్లు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఐక్య పోరాటాలతోనే తమ హక్కులు సాధించుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణ, నారాయణ, యాకయ్య, సైదులు, చందు తదితరులు పాల్గొన్నారు.

# భద్రతకు బాధ్యతాయుతంగా పనిచేస్తాం: సిఐ

*నర్సంపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి భద్రతే ధ్యేయంగా విధులు నిర్వహిస్తామని అందుకు పోలీసులకు ప్రజల సహకారం అవసరమని స్థానిక సిఐ రమణమూర్తి అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులకు పడుతున్న శ్రమలో ప్రజలు భాగస్వాములు కావాలని అన్నారు. అందరి సహకారంతో నర్సంపేటలో శాంతిభద్రతలను కాపాడేందుకు కృషి చేస్తామని ఎలాంటి పైరవీలు లేకుండా ప్రతి ఒక్కరు ధైర్యంగా పోలీస్టేషన్కు వచ్చి ఫిర్యాదులు చేయవచ్చున్నారు. ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక శ్రద్ధపెడుతామని అన్నారు. ఆయనతో పాటు ఎస్ఐ రాజు ఉన్నారు.

# ఆర్యవైశ్య మహిళపై దాడి హేయమైన చర్య

*మహబూబాబాద్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త*

రాష్ట్రంలోని అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్యవైశ్య మహిళ అరుణపై దాడి హేయమైన చర్య అని ఆర్యవైశ్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు నాళ్ల లక్ష్మీనర్సింహరావు అన్నారు. మంగళవారం స్థానిక వాసవి ఆలయ ప్రాంగాణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించి 75సంవత్సరాలు దాటినా ఇంకా మహిళలపై దాడులు ఆగలేదన్నారు. మార్కెట్లో లోటుపాట్లు ఉంటే సంబందిత అధికారికి పిర్యాదు చేయాలి గాని ఆర్యవైశ్య మహిళ, మార్కెట్ చైర్మన్ అరుణపై దాడి చేయడం సరైంది కాదన్నారు. ఆర్యవైశ్యులు అంటేనే సేవకు మారుపేరని అలాంటివారిపై దాడి జరుగడం సిగ్గుచేటు అన్నారు. పోలీస్



అధికారులు వెంటనే స్పందించి దాడికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రతాపని పాండురంగయ్య, మండల అధ్యక్షుడు భువనగిరి గిరిధర్గుప్తా, కొండ్లె సూరయ్య, నాళ్ల వీరన్న, జంగాల సదాశివుడు, మాశెట్టి రవికుమార్, బోనగిరి ప్రసాద్, రాజేష్, సోమన్న, రమేష్, కిరణ్, మురళి, రమణ, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ప్రైవేటు వైద్యుని ఆర్థిక సహాయం

*దుగ్గొండి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన కత్తి సూరయ్య మృతిచెందగా మృతుని కుటుంబానికి ఇదే గ్రామానికి చెందిన ప్రైవేటు వైద్యుడు పాలడుగులు సాంబయ్య రూపాయలు ఐదు వేల ఆర్థిక సహాయం అందించారు. దళిత కుటుంబానికి చెందిన సూరయ్య అనారోగ్యంతో మృతిచెందగా కడు పేదరికంలో ఉన్న ఆ కుటుంబానికి ఆసరాగా నిలిచిన సాంబయ్య తిమ్మంపేట వాస్తవ్యుడైనప్పటికి దుగ్గొండిలో ప్రైవేటు వైద్యునిగా జీవనం కొనసాగిస్తున్నాడు. తనవంతు సహకారంగా దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందించి సాంబయ్య తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. ఆయనతో పాటు గ్రామానికి చెందిన కొలిపాక సదానందం, ఈదుల సుదన్, ఈదుల అశోక్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నీటి కొరత లేకుండా అప్రమత్తంగా ఉండాలి

## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

నెల్లికుదురు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

ప్రస్తుతం వేసవికాలం ఐనందున మండల ప్రజలకు నీటి కొరత రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు,జడ్పిటీసీ మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.మంగళ వారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించగా,జడ్పిటీసీ మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ఉపన్యసించారు.సర్పంచ్‌ల పదవికాలం ముగియడం ,సర్పంచ్‌ల స్థానంలో ప్రత్యేక అధికారులుగా ఉన్న అధికారులు పలువురు సభకు హాజరుకాకపోవడం,చివరకు మండల ప్రత్యేక అధికారిసైతం మండల సభకు హాజరుకాకపోవడం,ఐటీవల బదిలీపై ఎంపిడిఓ వెళ్ళగా,నూతన ఎంపిడిఓ రాకపోవడం,కేవలం ఎంపిటీసిలు మాత్రమే హాజరుకావడం కేవలం మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగ సాదాసీదాగా సమావేశం నిర్వహించారు.ఎంపిపి అధ్యక్షతన పౌరసరఫరాల శాఖపై తహశీల్దార్ కోడిచింతల రాజు మాట్లాడుతుండగా నర్సింహులగూడెం ఎంపిటీసీ వేశాల క్రిష్ణయ్య మాట్లాడుతూ...మండలంలోని ఆలేరు,నర్సింహులగూడెం గ్రామాల మీదుగా పోతున్న గ్రీన్‌ఫీల్డు హైవేలో భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకి రూ.11లక్షల 80వేలు మాత్రమే ఇస్తున్నారని,దీనితో రైతులకు తీవ్రనష్ట వాటిల్లితున్నందున ఇతర జిల్లాల్లో ఇదే రోడ్డుకు రైతులకు చెల్లించినట్లుగా ఎకరాకి రూ.25లక్షలు చొప్పున చెల్లించి రైతులకు



ఆదుకోవాలని మండల సభ తీర్మాణం చేయాలని,ఈ విషయాన్ని తహశీల్దార్ పరిగణలోకి తీసుకుని రైతులకు న్యాయం చేసేలా చూడాలని కోరారు.అనంతరం వివిధ శాఖల వారిగా సమావేశం నిర్వహించారు.సమావేశం ప్రారంభానికి మొదటగా మండలంలోని వస్రాం తండా మాజీ సర్పంచ్ జయ అకాల మృతి చెందటంతో ఆమే మృతికి సంతాపంగా సభలో 2నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసిలు పెరుమాండ్ల గుట్టయ్య,వెన్నాకుల వాణిశ్రీనివాస్,కదిరే జగన్,ఆదూరి సుభాషిణి,మదన్‌లాల్, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి రహిమాన్,అధికారులు మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్‌రెడ్డి,పిహెచ్‌సీ డాక్టర్ వంశీకృష్ణలతోపాటు విద్యుత్ ఏఈలు,పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 16న దేశవ్యాప్త బంద్‌ను వియజవంతం చేయాలి

నెల్లికుదురు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

ఈ నెల 16న నిర్వహించే దేశవ్యాప్త బంద్‌ను వియజవంతం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో తోట నర్సయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....కేంద్రంలో బిజెపి పాలిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలకు వ్యతిరేకంగా ఈ 16న గ్రామీణ భారత్ బంద్‌కు పిలుపునిచ్చామ న్నారు.కేంద్రప్రభుత్వం తీసుకున్న నాల్గు కోడ్‌లను రద్దు చేయాల ని,హామాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని,కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలని,కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ



కార్యక్రమంలో పెరుమాండ్ల పుల్లయ్య,వెంకన్న,రాంకోటి,శ్రీను,ఐలేష్,రవి తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ నూతన కమిటి ఎన్నిక

చిన్నగూడూరు,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త

సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా చిన్నగూడూరు మండల సేవాలాల్ నూతన కమిటీని జిల్లా ఎస్టిసెల్ అధ్యక్షుడు బోడ రవినాయక్, మండల ఎస్టిసెల్ అధ్యక్షుడు భూక్య వెంకన్నల ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. కమిటీ నూతన అధ్యక్షునిగా ధరావత్ మోహన్, ఉపాధ్యక్షులుగా బానోత్ రవినాయక్, ప్రధాన కార్యదర్శిగా రవికుమార్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండలంలో సేవాలాల్ సంఘం బలోపేతానికి తమవంతు కృషిచేస్తామని నూతనకమిటీ అధ్యక్ష, కార్యదర్శులు అన్నారు. తమ ఎన్నికకు సహకరించిన వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల గౌరవ



అధ్యక్షుడు రావుల రాంరెడ్డి, మండల అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంచర్ల ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గుగులోతు రమేష్

ములుగు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :

ఇంచర్ల ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో విద్యార్థులతో పనిచేయిస్తున్న ప్రిన్సిపాల్ పై చర్య తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా అధ్యక్షులు గుగులోతు రమేష్ నాయక్ డిమాండ్ చేశారు. విద్యార్థులకు బోధన చేయకుండా వారితో ఎందుకు పనులు చేయిస్తున్నారని ప్రశ్నించారు. విద్యార్థులకు పూర్తి స్థాయిలో బాత్ రూంలు లేవని, ప్లేట్లు కడుక్కునే చోట పాకుడు పట్టి ఉండటం వలన విద్యార్థులు కింద పడే అవకాశం ఉందని ఆవేదన చెందారు. ప్రిన్సిపాల్ చర్యలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు రవి తేజ, బాలు, స్వామి, భైరేష్ తదితరులు పాల్గొన్నారు.




# అంగన్‌వాడీ కేంద్రాలు సమర్ధవంతంగా నిర్వహించాలి

ములుగు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :



అంగన్‌వాడీ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ తెలంగాణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మోడల్ అంగన్‌వాడీ కేంద్రాన్ని మరియు పుట్ట మల్లన్న గుడి దగ్గర బోరు మోటర్ ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారం అందించడం తో పాటు మొదటి అక్షరాభ్యాసం ఇక్కడి నుండే మొదలవుతుందని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలను ప్రతి మహిళా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ పి. శ్రీజ, ఐసిడిఎస్ అధికారి, అంగన్‌వాడీ టీచర్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## రామప్పను సందర్శించిన గబ్బర్ సింగ్ సాయిబాబా

వెంకటాపూర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :



యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని సినిమా నటుడు గబ్బర్ సింగ్ సాయిబాబా మంగళవారం సందర్శించారు. ఆయనను ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమా శంకర్‌లు సాదరంగా ఆహ్వానించి రామలింగేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ రామప్ప శిల్ప సంపద, చరిత్రను వారికి వివరించారు.

## ములుగు డిడబ్ల్యుఓగా స్వర్ణలత లెనినా

ములుగు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :



ములుగు జిల్లా సంక్షేమ అధికారిగా భద్రాద్రి కొత్తగూడెం సిడిపిఓగా విధులు నిర్వర్తించిన స్వర్ణలత లెనినా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా ఆమె ములుగు జిల్లా సంక్షేమ అధికారిగా నియామకమయ్యారు.

## 15 నుండి సిసిఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లు

## రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా మార్కెటింగ్ అధికారిణి సుచిత్ర

ములుగు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :



ఈ నెల 15 వ తేదీ నుండి సిసిఐ ఆధ్వర్యంలో జిన్నింగ్ మిల్లుల వద్ద పత్తి కొనుగోళ్ల చేపడుతున్నట్లు ములుగుజిల్లా మార్కెటింగ్ శాఖ అధికారిణి సుచిత్ర మంగళవారంఒక ప్రకటలో పేర్కొన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ములుగు పరిధిలోని జిల్లా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

### రణపంగ కృష్ణ

పెన్‌పహాడ్,13ఫిబ్రవరి,ప్రభాతవార్త:

కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు,కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటి సభ్యులు రణపంగ కృష్ణ కోరారు.మంగళవారం మండలంలోని చీదెళ్ల గ్రామంలో సిఐటియు,రైతు, వ్యవసాయ,కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె కరపత్రాలను ఇంటింటికి పంచుతూ మాట్లాడారు.దళితులు గిరిజనులు మైనార్టీ మహిళలపై దాడులు అరికట్టాలని, సామాజిక న్యాయం అమలు చేయాలని,అందరికీ గృహ వసతి కల్పించాలని, ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకున్నవారికి పట్టాలు ఇవ్వాలని,ఇంటి నిర్మాణం చేపట్టాలని డిమాండ్

# మండల కేంద్రంలో మరుగుదొడ్లు నిర్మించాలి

### మహిళలు ఇబ్బందులు పడుతున్నారు

*మంగపేట ఫిబ్రవరి13, ప్రభాతవార్త*

మంగపేట మండల కేంద్రంలో మరుగుదొడ్లు లేక పోవడంతో ఇతర ప్రా ంతాల నుండి మండల కేంద్రానికి వచ్చిన మహిళలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని దీనిని దృష్టిలో ఉంచుకుని మరుగుదొడ్లు నిర్మించాలని జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీడిఓ ఆలేటి సుదర్శన్‌కు ఒక వినతి పత్రాన్ని అందించినట్లు ట్రస్ట్ ఛైర్మెన్ కోడెల నరేష్ తెలిపారు.ఏ చిన్న పని ఉన్నా మంగపేట మండల కేంద్రానికి ప్రభుత్వ కార్యాలయాలకు ఇతర పనుల నిమిత్తం సుదూర ప్రాంతాల నుండి మహిళలు నిత్యం పదుల సంఖ్యలో మండల కేంద్రానికి మహిళలు వస్తున్నారని వారికి మరుగుదొడ్లు లేక పోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారని గతంలో కూడా మండల కేంద్రంలో మరుగుదోడ్లు నిర్మించాలని అధికారులను కోరడం జరిగిందని నరేష్ తెలిపారు. అయినా అధికారులు పట్టించు కోవడం లేదని ఆయన అన్నారు. ముఖ్యంగా మహిళల ఆత్మ గౌరవానికి బంగం కలుగుతుందని దానిని దృష్టిలో ఉంచుకుని అధికారులు స్పందించి వెంటనే



మండల కేంద్రంలో అందుబాటులో ఉన్న ప్రదేశంలో మరుగుదొడ్లు నిర్మించాలని ఆయన కోరారు. ఆయన వెంట ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్, గౌరవ సలహాదారులు ఈక రాజేష్, కార్యవర్గ సభ్యులు రోహిత్, ఇంత్యాజ్ తదితరులు పాల్గోన్నారు.

# ఇంగ్లీష్ స్పెల్ విజార్డ్‌లో గూడూరు విద్యార్థి ప్రతిభ

*గూడూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

జిల్లా స్థాయి ఇంగ్లీష్ స్పెల్ విజార్డ్ పోటీల్లో గూడూరు జెడ్పీ బాలుర హైస్కూల్ విద్యార్థి దేవేందర్ తన ప్రతిభను ప్రదర్శించి ప్రథమ బహుమతి సాధించాడు. మహబూబాబాద్ మండలం జమాండ్లపల్లిలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో తమ పాఠశాల 9వ తరగతి విద్యార్థి పాల్గొని జిల్లా స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని హెచ్ఎం చీర భిక్షపతి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థి దేవేందర్‌ను, ఆంగ్ల ఉపాధ్యాయుడు శరత్‌బాబును పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఇదిలా ఉండగా మండలంలోని అయోధ్యాపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు అనిల్, నవ్యశ్రీ, ఝాన్సీ, స్పందన, చరణ్‌తేజ్‌లు స్పెల్



విజార్డ్ డ్రామా విభాగం పోటీల్లో పాల్గొని జిల్లాస్థాయిలో తృతీయ బహుమతులు సాధించినట్లు హెచ్ఎం రవికుమార్ తెలిపారు.

# అచ్చంపేట మార్కెట్ చైర్మన్ అరుణపై దాడి అమానుషం

**- దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి**

**- ఆర్యవైశ్య సంఘం నేతలు, వాసవి క్లబ్ నేతలు**

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*

రాజకీయ కక్షలతో అచ్చంపేట మార్కెట్ చైర్మన్ అరుణపై దాడికి పాల్పడటం అమానుషమని నిందితులను చట్టరీత్యా కఠినంగా శిక్షించాలని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ సె క్రటరీ రాచకొండ విజయలక్ష్మి, నేరేడుచర్ల మండల, పట్టణ అధ్యక్షులు రాచకొండ రామ్మోహన్‌రావు, పాల్వాయి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు రాచకొండ శ్రీనివాసరావు, గరిణె అరుణకుమారి, పట్టణ అధ్యక్షురాలు కందిబండ వాసంతి, వాసవి క్లబ్ జోన్ చైర్మన్లు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలతలు మంగళవారం డిమాండ్ చేశారు. దాడికి ఉసిగొల్పిన దుర్మార్గులను ప్రభుత్వం వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని కోరారు. సమాజసేవయే పరమావధిగా పని చేస్తున్న ఆర్యవైశ్యులపైదాడులు చేయడం సమంజసం కాదన్నారు. వ్యవసాయ మార్కెట్‌లో ఎవరో తప్పు చేస్తే రాజకీయ కక్షలతో ఒక మహిళపై కక్షపూరితంగా దాడులకు ఉసిగొల్పడంసమాజానికి సిగ్గుచేటన్నారు. మహిళలను గౌరవిస్తున్న ఈ సమాజంలో ఇలాంటి విష సంస్కృతిని ప్రేరేపించడం తగదని, మార్కెట్‌లో జరుగుతున్న అవకతవకలపైనిజ నిర్ధారణ కమిటివేసి దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలే తప్ప చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం అప్రజాస్వామికమన్నారు. సమాజంలో ఆర్యవైశ్యులనుచిన్నచూపు చూడటం మానుకోవాలని, తక్షణమే దాడికి పాల్పడిన, ప్రేరేపించిన సమాజ ద్రోహులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# రూ.10 లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభం

*పాలకీడు ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*

పాలకవీడు మండలం నాగిరెడ్డిగూడెంలో రూ.10లక్షలతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను ఎంపిపి భూక్య గోపాల్, జడ్‌పిటిసి మాలోతు బుజ్జి మోతీలాల్‌తో కలిసిమంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి భూక్య గోపాల్ మాట్లాడుతూ జిల్లా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చొరవ చూపి ఎన్ఆర్ఈజిఎస్ నిధులు మంజూరు చేయడంతో పనులు ప్రారంభించామన్నారు. గత బిఆర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆశీస్సులతో మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిపరుస్తామన్నారు. నిధులు మంజూరుకు సహకరించిన ఉత్తమ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు మాలోతు మోతీలాల్‌నాయక్, మాజీ సర్పంచ్ బూశిపల్లి వెంకటరెడ్డి, నాయకులు భాస్కర్‌రెడ్డి, ఇంజం నరేందర్‌రెడ్డి మంద సైదులు, సంద్ర వెంకన్న, కసిరెడ్డి వెంకటరెడ్డి, మల్గిరెడ్డి సైదిరెడ్డి, మల్గిరెడ్డి నాగిరెడ్డి, బూరబోయిన శ్రీను,చింతలచెరువు శేఖర్ తదితరులపాల్గొన్నారు.

పోలిరెడ్డి, శంభిరెడ్డి, శంకరరెడ్డి, వెంకటరెడ్డి, నరసింహారెడ్డి, వెంకటరాంరెడ్డి, కొండారెడ్డి, శంభయ్య, కొంకపా క శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డితోపాటు గ్రామప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య అన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో అవసరం ఉన్నవారికి బీపీ, షుగర్ చెక్ అప్, ఎమ్మెస్ రెడ్డి లైన్స్ హాస్పిటల్ వారి కంటి పరీక్షలు, ఆర్మీ డెంటల్ కాలేజ్ వారి సహకారంతో డెంటల్ పరీక్షలు ట్రీట్మెంట్, చెవికి సంబంధించిన సమస్యలకు పరీక్షలు చేసి వినికిడి మిషన్ అందజేస్తారని, పరీక్షలు నిర్వహించిన తర్వాత సన్ సీడ్ హాస్పిటల్ వారు ఉచితంగా మందులను పంపిణీ చేస్తారని ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




# నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక పట్ల టిడిపి హర్షం

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్‌గా బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్మన్‌గా అలక సరిత సైదిరెడ్డిలు ఎన్నిక కావడంపట్ల మండల తెలు గుదేశంపార్టీ అధ్యక్షుడు ఇంజ మూరి వెంకటయ్య మం గళవారం హర్షం వ్యక్తం చేశారు. నేరేడ ుచర్ల మున్సిపాల్టీని పరి పాలి ంచమని కాంగ్రెస్ పార్టీకి గత నాలుగు సంవత్సరాల క్రితమే పట్టణ మెజార్టీ ప్రజలు ఎని ్నకలలో తీర్పు చెప్పారని కానీ అనా ్యయంగా దొడ్డిదారిన అధికార పార్టీ ఆనాటి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అనామకులకు కట్టబెట్టడం పట్టణ ప్రజలకేగాక చుట్టుపక్కల మండలాల ప్రజలకు కూడా తీవ్ర బాధకు గురిచేసిందని నేడు ధర్మం గెలిచిందని నూతనంగా బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్‌పర్సన్ అలక సరిత సైదిరెడ్డిలకు అభినందనలు తెలిపారు. మున్సిపల్ కౌన్సిలర్లకు సంపూర్ణస్వేచ్ఛతో తీసుకున్న మంచి నిర్ణయంగా పేర్కొనా ్నరు.తక్కుల కాలపరిమితి పాలక మండలికి ఉన్నా ఎక్కువ అభివృద్ధిని ప్రజలకు అందించి ప్రజల

# నేరేడుచర్ల ప్రధాన కూడలిలో స్టాపర్స్ ఏర్పాటుచేసి ప్రమాదాలను నివారించాలి

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*



నేరేడుచర్లలోని జాతీయ రహదారిపై ఉన్న ప్రధాన కూడలి వద్ద స్టాపర్స్ ఏర్పాటుచేసి ప్రమాదాలను నివారించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. మిర్యాలగూడ-కోదాడ జాతీయ రహదారిపై వేగంగా వస్తున్న వాహనాలు స్థానిక జాన్‌పహాడ్ రోడ్డునుంచి పాత నేరేడుచర్ల, రామాపురం రహదారుల నుండి వచ్చే వాహనాలను గమనించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అంతేగాకుండా పాదచారులకు, ద్విచక్ర వాహన చోదకులకు రహదారులకు ఇరువైపులా వేగంగా వస్తున్న వాహనాలను గమనించలేకపోతున్నారని, వృద్ధులు, చిన్న పిల్లలు విద్యాలయాలకు వెళితే విదా ్యర్ు ్ధలు రహదారిని దాటే సమయంలో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ప్రధాన కూడలి వద్ద రహదారికి ఇరువైపులా స్టాపర్ ్స ఏర్పాటు చేసినట్లయితే వాహనాల వేగం తగ్గుతాయని, ప్రమాదాలు అరికట ్టవచ్చని పోలీస్‌శాఖ, మున్సిపల్ శాఖ అధికారులు వెంటనే జోక ్యం చేసుకొని స్టాపర్ ్స ఏర్పాటుచేసి ప్రమాదాలు నివారించాలని స్థానికులు కోరుతున్నారు.

# ఘనంగా హనుమాచాలీసా పారాయణములు

*మేళ్లచెరువు ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామిఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమాచాలీసా పారాయణములు, సింధూరంతో అలంకరణలు, తమలపాకులతో అర ్చనలు, అభిషేకములు, హారతులు, అన్నప్రసాదవితరణ, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ ఛైర్మన్ శెట్టి రాజ్‌కుమార్, సుద ర్శనం మోహనకృష్ణమాచార్యులు, కృష్ణప్రసాద్‌తోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర భారతదేశంలో ఇంత పెద్ద కుంభకోణం ఇంకోటి లేదు

**-అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి ప్రాజెక్ట్ కట్టారు..**

**-బ్యారేజ్‌తో ఎన్నికల ముందు పబ్లిసిటీ చేసుకున్నారు**

**-నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

స్వాతంత్ర భారతదేశంలో ఇంత పెద్ద కుంభకోణం ఇంకోటి లేదని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రుల బృందం, ఎమ్మెల్యేలతో



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని అంబట్‌పల్లి వద్ద గత ప్రభుత్వం నిర్మించిన మేడిగడ్డ ప్రాజెక్టు పరిశీలనకు వచ్చి మాట్లాడారు. 94వేల కోట్ల ఖర్చుతో 90వేల ఎకరాలకు నీళ్లిచ్చారన్నారు. అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి ప్రాజెక్టు కట్టారని, 38వేల కోట్ల ప్రాజెక్ట్‌ను రీ డిజైన్ పేరుతో 94వేల కోట్ల ఖర్చు పెట్టారన్నారు. ఇంకా 30వేల కోట్లు ఖర్చు చేస్తే ప్రాజెక్ట్ పూర్తవుతుందని, బ్యారేజ్ కట్టి నీటిని నిల్వచేసి ఎన్నికల ముందు పబ్లిసిటీ చేసుకున్నారన్నారు. ఇది భారీ కుంభకోణమని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. అక్టోబర్ 21న ప్రమాదం జరిగితే ఇప్పటి వరకు కూడా కేసీఆర్ ఒక్కమాట కూడా మాట్లాడడం లేదన్నారు. నేషనల్ డ్యాం సేఫ్టీ అధికారులు ముందే చెప్పారని, మేడిగడ్డ ప్రాజెక్టు ఒక ఫెయిల్యూర్ ప్రాజెక్ట్ అని తెలిపారు. పూర్తి సమాచారంతో డ్యాం సేఫ్టీ అధికారుల సూచనలతో ముందుకు పోతాం అని అన్నారు. 94వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేసి నామ మాత్రపు కొత్త ఆయకట్టు తయారు చేశారన్నారు.



**-కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను ఇలా చూడడం బాధాకరం..**

**-మేడిగడ్డ పగుళ్లు కాదు తెలంగాణ ప్రజల గుండె పగుళ్లు**

**-కూనంనేని సాంబశివ రావు**

కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను ఇలా చూడడం బాధాకరమని, మేడిగడ్డ పగుళ్ల కాదు తెలంగాణ ప్రజల గుండె పగుళ్లని కూనంనేని సాంబశివరావు అన్నారు. ప్రాజెక్ట్‌ను 3ఏండ్లలో నిర్మించడం, 8ఏండ్లలో కూలిపోవడం ప్రాజెక్ట్ రిడైజన్ చేయడమే తప్పుగా చేశారని, ప్రజాధనాన్ని వృధా చేశారన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌ను పక్కకు పెట్టి కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను నిర్మించి పబ్లిసిటీ చేశారన్నారు. మోతాదుకు మించిన నీటిని నిల్వచేసి ప్రాజెక్ట్‌ను నాశనం చేశారన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణం లోనే అతిపెద్ద లోపం ఉందన్నారు. నాణ్యత లోపంతో నిర్మాణం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వం కుంభకోణాలు చేసి ఇప్పుడెమో ఆరు గ్యారంటీలను ఎగ్గొడుతున్నారని వారు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. లక్ష కోట్లు గోదా వరిలో పోసినట్లేనని, ఇంకా 10ఏండ్లు అయిన ప్రాజెక్టు పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాద న్నారు. వారితో పాటు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ నియామకపత్రాలను అందుకోనున్న జిల్లా అభ్యర్థులు

**మొదటి పేజీ తరువాయి :**

సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నేడు(బుధవారం) పోలీస్‌కానిస్టేబుల్ అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను అందచేయనున్న నేపథ్యంలో హైదరాబాద్‌కు పంపించేందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్‌తో కలిసి ఆయన పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా కానిస్టేబుల్ ఉద్యోగాలకు సివిల్, ఏఆర్, ట్రాన్స్‌పోర్ట్, ఫైర్, ఎక్సైజ్ తెలంగాణ ప్రత్యేక పోలీస్ విభాగాలతో కలిపి జిల్లా నుంచి 199మంది ఎంపికయ్యారన్నారు. వీరిని ఐదు ప్రత్యేక బస్సుల ద్వారా హైదరాబాద్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో ఐదుగురు అధికారులను నియమించి అభ్యర్థులు వెళ్లి వచ్చేందుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.



అంతకుముందు కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గోడౌన్‌లో జరుగుతున్న ఈవీఎంల ఫస్ట్‌లెవల్ చెకింగ్‌ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డీపీవో వినోద్‌కుమార్, డీఈవో కె.రాము, డీఎంవో నరేందర్‌రెడినడ, బీసీవెల్ఫేర్ అధికారి బి.రవీందర్, ఫైర్, డీఆర్‌డీవో అడిషనల్, సంబంధిత విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మోది నిర్ణయాలతో అన్నిరంగాల్లో ముందుకెళ్తున్నాం

**- ఈ నెల 20 నుండి పార్లమెంట్ ఎన్నికల ప్రచారం**

**- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**

ప్రభాతవార్త- బాలసముద్రం:

దేశ ప్రధాని నరేంద్రమోది తీసుకున్న నిర్ణయాలతోనే అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈ నెల 20 నుండి పార్లమెంట్ ఎన్నికల ప్రచారం ప్రారంభమవుతుందని అన్నారు. పేద ప్రజలకు 4.5 కోట్ల మంది ప్రజలకు ఇల్లు కట్టిస్తామన్నారు. మోదికి అనుకూలంగా దేశవ్యాప్తంగా అనుకూల వాతావరణం ఏర్పడిందన్నారు. ప్రత్యర్థి కూటమికి బీటలు వారుతున్నాయి. తెలంగాణలో మెజారిటీ స్థానాలు సాధిస్తామన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌కు అనుకూలంగా ఉన్న స్థానాల్లో కూడా బిజెపి గెలుస్తుందన్నారు. ప్రజల దృష్టిని మళ్లించడానికే బిఆర్ఎస్, కాంగ్రెస్ డ్రామాలు ఆడుతుందన్నారు. సీఎం మేడిగడ్డ ప్రాజెక్టు సందర్శన ఒక పొలిటికల్ డ్రామా... ప్రాజెక్టుపై సమగ్ర దర్యాప్తు జరిపే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కి లేదన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు దెబ్బతిన్న వెంటనే అక్టోబర్ 22న కేంద్ర జలశక్తి మండలికి లేఖ రాసామన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు ప్లానింగ్‌లో



పోలాయిన్నాయని జయశక్తి మండలి రిపోర్ట్ ఇచ్చిందన్నారు. డ్యామ్ సేఫ్టీ అథారిటీ అడిగిన వివరాలు అప్పుడు బిఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం లేదు. మేడిగడ్డ ప్రాజెక్టు ఫెయిల్యూర్‌ను కాంగ్రెస్ రాజకీయంగా వాడు కుంటున్నారు. కేసిఆర్ బహిరంగ సభకు వెళ్తున్నాడు. కానీ అసెంబ్లీకి రాడు. ఆంధ్రపోలీసుల తుపాకులు పట్టుకొని నీరు తరలిస్తుంటే కేసిఆర్ ఏం చేశాడన్నారు. కేసిఆర్ ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నాడు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌కు ఓటేస్తే మూసి నదిలో వేసినట్టే కాంగ్రెస్‌కు 40 సీట్లు కూడ రావన్నారు. తెలంగాణలో ఒంటరిగానే పోటీ చేస్తాం. 8కి పైగా సీట్లు సాధిస్తామని కవిత లిక్కర్ కేసు సుప్రీం కోర్టు పరిధిలో ఉందన్నారు.

## ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన సీపీ, కలెక్టర్

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

మేడిగడ్డ ప్రాజెక్టు పరిశీలనకై కాళేశ్వరంకు బయటుదేరిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్‌రెడ్డి మగ్గమధ్యంలోని ఎన్ఎస్ఆర్ హోటల్‌కు చేరుకున్న ముఖ్యమంత్రిని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్, కలెక్టర్ సిక్తపట్నాయక్ మర్యాదపూర్వకంగా కలుసుకొని పూలమొక్కను అందజేశారు.





## విద్యాశాఖపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**సింగిల్ టీచర్ విధానాన్ని రద్దు చేయాలి**

**పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి**

**స్పౌజ్ బదిలీలు వెంటనే చేయాలి**

**బీసీటీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సాంబమూర్తి**

కాజీపేట, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడడంతో ప్రభుత్వ పాఠశాలలు బాగుపడుతాయనే ఆశలను నెరవేర్చేలా సీఎం రేవంత్‌రెడ్డి విద్యాశాఖపై ప్రత్యేక దృష్టి సారించాలని బీసీ టీచర్ యూనియన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పెరుమాండ్ల సాంబమూర్తి కోరారు. కాజీపేట విష్ణుపురిలో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్నా విద్యాశాఖపై దృష్టి సారించకపోవడం విచారకరమన్నారు. గత ప్రభుత్వం తీసుకున్న నియంత చర్యలతో 13 జిల్లాల్లో స్పౌజ్ బదిలీలు నిలిచిపోయాయని తెలిపారు. వేసవి సెలవుల్లోనే బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని కోరారు. ప్రైమరీ స్కూల్‌ల్లో సింగిల్ టీచర్ విధానాన్ని రద్దు చేసి ప్రతీ సబ్జెక్ట్‌కు ఒక టీచర్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో ప్రకటించినట్లు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను నూతనంగా ఏర్పాటు చేయడం కాదు.. ప్రస్తుతం కొనసాగుతున్న బడులలో సకల సౌకర్యాలు కల్పించి వాటిని బలోపేత చేస్తే చాలని కోరారు.

## ఎస్సీవిద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌కు దరఖాస్తుల ఆహ్వానం

**-అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:



ఎస్సీ విద్యార్థులకు ఉచిత విద్యకింద బెస్ట్ అవైలబుల్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలోని ఎన్ఐసీ చాంబర్‌లో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం కింద జిల్లాలోని 11ప్రైవేటు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ఎస్సీ విద్యార్థిని విద్యార్థులకు ఉచిత విద్య అందించేందుకు 1వ తరగతి (డేస్కాలర్), 5వ తరగతి(రెసిడెన్షియల్) నందు 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశం కల్పించడానికి జిల్లాకు చెందిన ప్రైవేటు ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలల నుంచి ప్రభుత్వ నియమ నిబంధనలు అనుసరించి చివరి తేది అయిన ఈనెల 29లోగా దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ మొదటి అంతస్తులో ఉన్న షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారిని సంప్రదించా లని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎస్.కొర్నెలియస్, వివిధ ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పులు తెచ్చి బ్రేక్‌ఫాస్ట్ పెట్టలేమని అదనపు కలెక్టర్‌కు వినతి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

అప్పులు తెచ్చి బ్రేక్‌ఫాస్ట్ పెట్టలేమని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌కు భోజన కార్మికులు బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు వేముల నర్సింగంతో కలిసి మంగళవారం వినతిపత్రం అందచేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌ను కలిసిన భోజన కార్మికులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం పూట టిఫిన్‌తోపాటు మధ్యాహ్న భోజనం వండిపెడుతున్నామని, నాలుగు నెలల నుంచి టిఫిన్ బిల్లులు, ఐదు నెలల నుంచి భోజనం బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, టిఫిన్, భోజనం నిర్వహణకోసం రోజువారీగా అప్పులు తెచ్చి నిర్వహిస్తున్నామని వారు తమ గోడును వెల్లబోసుకున్నారు. బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్న భోజన కార్మికులకు పెండింగ్ టిఫిన్, బిల్లులు, భోజనం బిల్లులు వెంటనే విడుదల చేయాలని బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు వేముల నర్సింగం డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భోజన కార్మికుల సమస్యల పరిష్కారంకోసం జిల్లా వ్యాప్తంగా పోరాటం ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షురాలు యండి.ఖలీదాబేగం, వాని, కళావతి, నాగమ్మ, మంజుల, యాదమ్మ, సువర్ణ, రేణుక, సోమలక్ష్మీనమ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.